# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 287 | హైదరాబాద్ | గురువారం | 03-04-2025 | పేజీలు: 08 | వెల 4/-


## పార్టీ ముఖ్య నాయకులతో
# కేసీఆర్ భేటీ

వరంగల్ లో నిర్వహించబోయే సభ పై చర్చ

పార్టీ కార్యాచరణపై దిశానిర్దేశం

సభను విజయవంతం చేయాలని గులాబీ అధినేత సూచన




02

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు షాక్

న్యాయసభలో కీలక వాదనలు,

కోర్టు కీలక వ్యాఖ్యలు

స్పీకర్ నిర్ణయంపై కోర్టు సందేహాలు

నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా కోర్టులు చూస్తూ ఉండాలా?

నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా అంటూ వ్యాఖ్యలు

02

## కాసుల కక్కుర్తితో హెచ్‌సీయూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు

- హెచ్ సీయూ భూముల కోసం పోరాడుతున్న విద్యార్థుల అరెస్టులను ఖండిస్తున్నాం..
- ఉద్యమంలో పాల్గొనే విద్యార్థులను పెయిడ్ బ్యాచ్ అని పిలవడం దారుణం..
- ఈ భూముల విషయంలో కాంగ్రెస్-బీజేపీ ఒక్కటే అనేది బయటపడింది



02

## ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌రావు.. అరెస్ట్ తప్పదా..?

ఫోన్ ట్యాపింగ్ కేసులో మరోసారి సిట్‌ముందుకి శ్రవణ్‌రావు



02


## ఇక మేం ఢిల్లీకి రాబోం.
# మోడీనే మా గల్లీకి రావాలె

బీసీల లెక్క తేలకుండా రిజర్వేషన్లు ఇవ్వలేమని కోర్టులు చెప్పాయి..

దామాషా ప్రకారం నిధులు, నియామకాలు ఉండాలన్నది కాంగ్రెస్ నిర్ణయం..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే దీనిపై తీర్మానం చేశాం:సీఎం





**హైదరాబాద్ ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**

ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరుగుతున్న బీసీ సంఘాలు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ఏకం చేసేందుకు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారు అని తెలిపారు. ఈ సందర్భంగా అందరి కష్టసుఖాలు తెలుసుకున్నారు.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని అప్పుడు రాహుల్ హామీ ఇచ్చారు. ఇక, బీసీ బిల్లుకు ఆలోచన, స్ఫూర్తి

మిగతా 2వ పేజీలో

హెచ్ సీయూ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా

## ఆపిందే బీఆర్ఎస్..

హెచ్ సీయూ భూముల వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కీలక వ్యాఖ్యలు..

ఆ 400 ఎకరాల భూమి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా ఆపిందే బీఆర్ఎస్..

హెచ్ సీయూ భూముల్లో కంపెనీలు ఏర్పడితే వాతావరణంపై తీవ్ర ప్రభావం: ఎమ్మెల్సీ కవిత



02

## చెట్లు పెరిగితే అడివైతదా..?

ఆ భూమిపై విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయ్..

హెచ్ సీయూ భూముల వివాదంపై స్పందించిన మంత్రి జూపల్లి..

హెచ్ సీయూలో ఒక్క ఇంచు భూమి కూడా తీసుకోలేదని వెల్లడి..

20 ఏళ్ల నుంచి పడావుగా ఉన్న భూమిలో చెట్లు పెరిగితే అడవి అయిపోతుందా?: మంత్రి జూపల్లి



02

## రాహుల్ గాంధీకి హెచ్ సీయూ
# కనిపించడం లేదా

హెచ్‌సీయూ భూముల వేలాన్ని వ్యతిరేకిస్తూ ఢిల్లీలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ధర్నా

ప్రభుత్వ భూముల అమ్మకం ఆపాలని డిమాండ్

హెచ్‌సీయూ భూముల అమ్మకం.. పర్యావరణ పరిరక్షణలో ఆందోళన



02

## ఆనాటి ఎమర్జెన్సీ కాలాన్ని గుర్తుచేస్తున్నారు'

హెచ్చీయూలో ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్ ఖండించిన మాజీ మంత్రి హరీశ్ రావు



02

## సెక్రటేరియట్ ముట్టడికి బీజేపీ మహిళా మోర్చా యత్నం

అడ్డుకున్న పోలీసులు

తెలంగాణ సచివాలయం వద్ద ఉద్రిక్తత



02

# హెచ్ సీయూ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా ఆపిందే బీఆర్ఎస్..

- హెచ్ సీయూ భూముల వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కీలక వ్యాఖ్యలు..
- ఆ 400 ఎకరాల భూమి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా ఆపిందే బీఆర్ఎస్..
- హెచ్ సీయూ భూముల్లో కంపెనీలు ఏర్పడితే వాతావరణంపై తీవ్ర ప్రభావం: ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా హెచ్ సీయూ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా ఆ 400 ఎకరాల భూమిని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని పేర్కొనింది. ఇది యూనివర్సిటీ భూమి అని ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళ వద్దన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ సర్కార్ న్యాయ పోరాటం చేసింది అని గుర్తు చేసింది. బీఆర్ఎస్ హయాంలో మై హోమ్ విహంగ నిర్మాణానికి భూములు కేటాయించామనడంలో వాస్తవం లేదు అని తెలిపారు. మై హోమ్ విహంగా ప్రభుత్వ భూముల్లో నిర్మించినట్లయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుల్డోజర్లను పంపించాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

అయితే, మై హోమ్ రామేశ్వరరావు బీజేపీ మనిషి కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ ధైర్యం చేయలేరు అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. పేదలు, మూగజీవులు ఉంటేనేమో బుల్డోజర్లను ప్రయోగిస్తారు.. పెద్దవాళ్లనేమో ముట్టుకోరు అంటూ మండిపడింది. కాగా, ఇప్పటికే కాంక్రీట్ జంగిల్ లాగా మారిన గచ్చిబౌలి ప్రాంతంలో ఈ 400 ఎకరాల్లో కూడా పెద్ద ఎత్తున కంపెనీలు ఏర్పడితే.. వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఎమ్మెల్సీ కవిత తెలిపింది.

# పార్టీ ముఖ్య నాయకులతో కేసీఆర్ భేటీ

- వరంగల్ లో నిర్వహించబోయే సభపై చర్చ
- పార్టీ కార్యాచరణపై దిశానిర్దేశం
- సభను విజయవంతం చేయాలని గులాబీ అధినేత సూచన

**హైదరాబాద్ ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇవాళ ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన పార్టీ ముఖ్య నేతలతో కీలక భేటీ నిర్వహించారు. ఈ సమావేశం ఆయన నివాసమైన ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో జరిగింది. ఈ సమావేశానికి మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల నుంచి పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ప్రస్తుత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు హాజరయ్యారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా, ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న పార్టీ సిల్వర్ జూబ్లీ మహాసభను విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కేసీఆర్ నేతలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ తన రాజకీయ ప్రస్థానంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఈ సభను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించారు.

సభను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు నియోజకవర్గాల వారీగా నేతలు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. సభలో పాల్గొనే ప్రజల సంఖ్యపై ప్రత్యేక దృష్టి సారించాల్సిందిగా నేతలకు సూచించారు. ప్రతి నియోజకవర్గం నుంచి కనీసం లక్ష మంది ప్రజలను సభకు తరలించేందుకు సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలోనూ ముందస్తు సమావేశాలను ఏర్పాటు చేసి, కార్యకర్తలను, ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. ఈ సిల్వర్ జూబ్లీ సభ ద్వారా బీఆర్ఎస్ పార్టీ తన బలాన్ని మరోసారి ప్రదర్శించనుంది. విపక్షాలు చేస్తున్న విమర్శలకు గట్టి సమాధానం ఇవ్వడంతో పాటు, ప్రజల్లో పార్టీకి మద్దతును పెంచుకునేలా ఈ సభను నిర్వహించాలని కేసీఆర్ స్పష్టంగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందనే అంశాన్ని సభ ద్వారా ప్రజలకు తెలియజేయాలని, పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో పాల్గొన్న నేతలు కూడా వరంగల్ సభను విజయవంతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని, ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్ళేందుకు సిద్ధమని కేసీఆర్ కు హామీ ఇచ్చారు. ఇక, ఈ సిల్వర్ జూబ్లీ సభలో కేసీఆర్ కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మలుపుకు నాంది పలికేలా ఈ సభ నిలిచిపోతుందని బీఆర్ఎస్ శ్రేణులు నమ్ముతున్నాయి.

# 'ఆనాటి ఎమర్జెన్సీ కాలాన్ని గుర్తుచేస్తున్నారు'

- హెచ్సీయూలో ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్
- ఖండించిన మాజీ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్ ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గత కొన్ని ఉద్రిక్త పరిస్థితులు కనిపిస్తున్నాయి. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలను అమ్ముకోవాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు భగ్గుమన్నాయి. బుధవారం ఉదయం శాంతియుతంగా నిరసన చేపట్టిన ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని రేవంత్ రెడ్డి సోకాల్డ్ ప్రజాపాలన తలపిస్తుందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. హెచ్‌సీయూ విద్యార్థులు, వారికి మద్దతుగా నిలిచిన ప్రొఫెసర్లపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. పచ్చని అడవిని నాశనం చేయొద్దని శాంతియుతంగా నిరసనకు దిగిన విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్ చేయడం సరికాదన్నారు.

# సెక్రటేరియట్ ముట్టడికి బీజేపీ మహిళా మోర్చా యత్నం

**తెలంగాణ సచివాలయం వద్ద ఉద్రిక్తత**

**హైదరాబాద్ ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసిన నిరసనలు, అరెస్టులతో ఉద్రిక్తత పరిస్థితులే కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో మహిళపై జరుగుతున్న దాడులు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరుగుతున్న భూముల వ్యవహారాలకు వ్యతిరేకంగా బీజేపీ మహిళా మోర్చా సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునిచ్చింది. హెచ్సీయూలో విద్యార్థులపై తెలంగాణ సచివాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. సెక్రటేరియట్ ముట్టడికి యత్నించిన భాజపా మహిళా మోర్చా నేతలను సౌత్ గేట్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, మహిళలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు మహిళలను అడ్డుకుని స్థానిక ఠాణాలకు తరలించారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారాలకు వ్యతిరేకంగా అక్కడికి చేరుకున్న బీజేపీ నాయకులు నినాదాలు చేశారు.

# హెచ్ సీయూ భూముల వేలంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్లో ఫిర్యాదు

**హైదరాబాద్ ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాటపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో హైకోర్టు న్యాయవాది కారుపోతుల రేవంత్ ఫిర్యాదు చేశారు. అయితే, గత కొంత కాలంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపుతున్నటువంటి హెచ్ సీయూకి చెందిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి కోసమని వేలం పాట వేయడాన్ని యావత్ విద్యార్థులోకంతో పాటు పర్యావరణవేత్తలు తీవ్రంగా ఖండిస్తున్నారు. కానీ, తెలంగాణ సర్కార్ మాత్రం ఎలాంటి పునరాలోచన చేయకుండా మూర్ఖంగా ముందుకు పోవడంతో




చెన్నై లోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో హైదరాబాద్ కు చెందిన న్యాయవాది రేవంత్ కంప్లైంట్ చేశారు.

# ఇక మేం ఢిల్లీకి రాబోం.. మోడీనే మా గల్లీకి రావాలె



**మొదటిపేజీ తరువాయి**

రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ జోడో యాత్రలో బలహీన వర్గాలు తమ జనాభా లెక్క గురించి అడిగారు.. జనగణన తో పాటూ కుల గణన జరగాలని కాంగ్రెస్ విధాన పరమైన నిర్ణయం తీసుకుందని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

ఇక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారు అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాహుల్ ఇచ్చిన మాటను నిలబెట్టే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉంది.. నేను ఏ సామాజిక వర్గమైన, ఎటువంటి వంటి ఒత్తిడి ఉన్నా.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే దీనిపై తీర్మానం చేశాం.. బీసీ గణన మొదలు పెట్టాం.. ఫిబ్రవరి 4వ తేదీని సోషల్ జస్టిస్ డే గా నిర్ణయించామన్నారు. ఇక, భారతీయ జనతా పార్టీ బలహీన వర్గాలకు వ్యతిరేకం.. మండల కమిషన్ కు వ్యతిరేకంగా కుట్ర చేసింది బీజేపీ అని ఆరోపించారు. చిత్తశుద్ధి ఉండాలి, చెయ్యాలనే సంకల్పం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

**బీజేపీ కమండల్ యాత్ర**

దామాషా ప్రకారం నిధులు, నియామకాలు, చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. బలహీనవర్గాల లెక్క తేల్చాలని మొరార్జీ దేశయ్ మండలి కమిషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. 52 శాతం బలహీనవర్గాలకు 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని మండలి కమిషన్ ఆనాడే చెప్పిందన్నారు. అయితే, బీజేపీ కుట్ర చేసి మండలి కమిషన్‌కు వ్యతిరేకంగా కమండల్ యాత్ర చేపట్టిందని గుర్తు చేశారు. బీసీల గొంత వినిపించేందుకే ఢిల్లీలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. అసైన్డ్ చట్ట ద్వారా భూస్వాముల స్థలాలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. బీసీలను బలపరిచే ఆలోచనకు బీజేపీ పూర్తి వ్యతిరేకమని అన్నారు.

**ధర్మయుద్ధం చేస్తాం..**

బీసీల లెక్కలు తేల్చాల్సి వస్తుందని 2021లో జనాభా లెక్కలను వాయిదా వేశారని ఆరోపించారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో బలహీనవర్గాల లెక్క 56.36 శాతంగా తేల్చామని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కులగణన చేయలేదని సెటైర్లు వేశారు. రిజర్వేషన్లు పెంచడం కేంద్ర పరిధిలోని అంశమని.. ఆ విషయంపై బీజేపీ నేతలు స్పందించడం లేదని అన్నారు. అందుకే తాము ఢిల్లీలో ధర్నా చేపట్టాల్సి వచ్చిందన్నారు. తమకు రిజర్వేషన్లు పెంచుకునేందుకు అనుతిస్తే.. 10 లక్షల మందితో సభ పెట్టి మోడీని సన్మానిస్తామని కామెంట్ చేశారు. దేశంలో రిజర్వేషన్లు పెంచుతారో లేదో ప్రధాని ఇష్టమని.. కానీ, తెలంగాణ రిజర్వేషన్లు పెంచుకునేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసమే ఢిల్లీకి వచ్చామని.. అయితే, ఈ విషయంపై ఇక ఢిల్లీకి రాబోమని అన్నారు. గల్లీలోనే పోరాటం చేస్తామని అన్నారు. 10 లక్షల మందితో పరేడ్ గ్రౌండ్‌లో ధర్మయుద్ధం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# రాహుల్ గాంధీకి హెచ్ సీయూ కనిపించడం లేదా

- హెచ్‌సీయూ భూముల వేలాన్ని వ్యతిరేకిస్తూ ఢిల్లీలో బీజేపీ ఎంపీలు,
- ఎమ్మెల్యేలు ధర్నా ప్రభుత్వ భూముల అమ్మకం ఆపాలని డిమాండ్లు
- చ్ సీయూ భూముల అమ్మకం.. పర్యావరణ పరిరక్షణలో ఆందోళన

**హైదరాబాద్ ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**

ఢిల్లీ లోని తెలంగాణ భవన్ లో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేల ధర్నా నిర్వహించారు. హెచ్ సీయూ భూముల వేలాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా చేపట్టారు. హెచ్ సీయూ భూముల వేలాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, ఎకరా భూమి 80 - 100 కోట్ల రూపాయలు ఉందన్నారు బీజేపీ ఎంపీలు. విద్యార్థులు ఉద్యమాలు చేస్తుంటే పోలీసులను ఉసి గోల్పి జైళ్ళ పాలు చేస్తుందని, విశ్వ విద్యాలయ భూమిని నాశనం చేస్తూ పర్యావరణానికి నష్టం కలగజేస్తున్నారని బీజేపీ ఎంపీలు వ్యాఖ్యానించారు.

ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. హెచ్‌సీయూకి ఇందిరమ్మ ఇచ్చిన 2400 ఎకరాల భూమిలో 400 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డికి అమ్ముకునే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో పర్యావరణాన్ని కాపాడుతామని హెచ్‌సీయూ భూముల విషయంలో పర్యావరణానికి నష్టం చేస్తున్నారని, పర్యావరణ పరిరక్షణ కు ఎన్జీటి లో పిటిషన్ వేస్తామన్నారు. హైకోర్టు లో పిల్ పై విచారణ జరగబోతుందని, రాహుల్ గాంధీకి హెచ్ సీయూ కనిపించడం లేదా అని ఆయన మండిపడ్డారు. జంతర్ మంతర్ లో ధర్నా ముగిసిన తరువాత రాహుల్ గాంధీ హెచ్‌సీయూకి రావాలన్నారు. 2024లో ప్రైవేట్ వ్యక్తుల భూములు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందని, భూముల అమ్మకాన్ని ఆపేందుకు పోరాడుతామని రఘునందర్ రావు తెలిపారు.

కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రం చేశారని బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ విమర్శించి, ఇప్పుడు భూములు అమ్ముతూ అదే తప్పు చేస్తున్నారని, విశ్వవిద్యాలయ భూములు అమ్ముతూ పర్యావరణానిక నష్టం చేస్తున్నారన్నారు. విద్యార్థులపై కేసులు తొలగించాలని, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, భూపేంద్ర యాదవ్ ను కలిసి పరిస్థితి వివరించామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ భూమి అయితే ఏదైనా చేయొచ్చా అని ఆయన వ్యాఖ్యానించారు. భూముల వేలాన్ని ఆపుతామని, అవసరమైతే కోర్టుకు వెళతామని ఆయన తెలిపారు.

ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూముల వేలాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎకరా భూమి 80 - 100 కోట్ల రూపాయలు ఉందని, విద్యార్థులు ఉద్యమాలు చేస్తుంటే పోలీసులను ఉసి గోల్పి జైళ్ళ పాలు చేస్తుందన్నారు ఈటల రాజేందర్. విశ్వ విద్యాలయ భూమిని నాశనం చేస్తూ పర్యావరణానికి నష్టం కలగజేస్తున్నారని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని రియల్ ఎస్టేట్ చేస్తున్నారని, భూములను అమ్మితే ఊరుకోం ఖబడ్దార్ అని ఆయన వ్యాఖ్యానించారు. విద్యార్థులకు అండగా బీజేపీ ఉంటుందని, విద్యార్థుల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌రావు.. అరెస్ట్ తప్పదా..?

- ఫోన్ ట్యాపింగ్ కేసులో మరోసారి సిట్‌ముందుకి శ్రవణ్‌రావు
- హాజరుకావాలంటూ నోటీసులు ఇచ్చిన సిట్
- మూడు రోజుల క్రితం హాజరై అసంపూర్తిగా సమాధానాలు ఇచ్చిన శ్రవణ్‌రావు

**హైదరాబాద్ ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియా సంస్థ యజమాని శ్రవణ్‌రావు బుధవారం మరోసారి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (SIT) ఎదుట హాజరు కానున్నారు. గత విచారణలో ఆయనను అడిగిన ప్రశ్నలకు తగిన సమాధానాలు ఇవ్వకపోవడంతో, అధికారులు ఆయనకు తిరిగి నోటీసులు పంపారు.

ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్టయిన వారంతా పోలీసు అధికారులే కాగా, శ్రవణ్‌రావు మాత్రం ప్రైవేట్ వ్యక్తి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆయన జోక్యం చేసుకున్నారు? ఎస్ఐబీ, టాస్క్‌ఫోర్స్ అధికారులతో ఆయనకు పరిచయం కల్పించినది ఎవరు? ఆయన కార్యాలయంలో హ్యాకింగ్ పరికరాలను ఏర్పాటు చేయడానికి ప్రణీత్‌రావు వెనుక కారణమేమిటి? ఈ వ్యవహారంలో ఎవరెంత మంది సంభాషణలను విన్నారు? దీని ద్వారా ఎవరైనా ఆర్థికంగా లబ్ధి పొందారా? అనే అంశాలపై అధికారులు స్పష్టత తీసుకురావాలని భావిస్తున్నారు.

కాంగ్రెస్, బీజేపీ నేతలు, రేవంత్ రెడ్డి అనుచరుల ఫోన్ నంబర్లు ట్యాపింగ్ టీంకు ఎందుకు అందించబడ్డాయి? ఆ వివరాలను శ్రవణ్‌రావుకు అందించినది ఎవరు? గత ప్రభుత్వంలోని ముగ్గురు మంత్రులకు ఆయన ఏ సమాచారాన్ని ఇచ్చారు? వంటి ప్రశ్నలపై SIT మరింత లోతుగా విచారణ జరుపుతోంది.

ఇప్పటికే అరెస్టయిన మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు, శ్రవణ్‌రావులను ముఖాముఖి విచారణకు సిద్ధమవుతున్నారు. శ్రవణ్‌రావు తనకు ప్రణీత్‌రావుతో మాత్రమే పరిచయం ఉందని చెబుతున్నప్పటికీ, రాధాకిషన్‌రావు, భుజంగరావు, తిరుపతన్నలతో ఆయన జరిపిన ఫోన్ కాల్స్, వాట్సాప్ చాట్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో వీరందరినీ కూడా విచారణకు పిలవాలని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం.



# చెట్లు పెరిగితే అడివైతదా..?

- ఆ భూమిపై విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయ్..
- హెచ్ సీయూ భూముల వివాదంపై స్పందించిన మంత్రి జూపల్లి..
- హెచ్ సీయూలో ఒక్క ఇంచు భూమి కూడా తీసుకోలేదని వెల్లడి..
- 20 ఏళ్ల నుంచి పడావుగా ఉన్న భూమిలో చెట్లు పెరిగితే అడవి అయిపోతుందా?: మంత్రి జూపల్లి

**హైదరాబాద్ ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్ సీయూలో ఒక్క ఇంచు భూమి కూడా తీసుకోలేదు అని తేల్చి చెప్పారు. అయితే, ఒక ప్రైవేట్ కంపెనీకి భూమి పోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడింది అని పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీకి 400 ఎకరాలు వెళ్తే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు ఇబ్బంది అనిపించలేదు అన్నారు. ఇక, హెచ్ సీయూలో చెట్లు పెరిగితే అడవి అయిపోతుందా? అని ప్రశ్నించారు. ఇక, 20 సంవత్సరాల నుంచి పడావుగా ఉన్న భూమిలో చెట్లు పెరుగుతాయి కదా అని మంత్రి జూపల్లి తెలిపారు. ఇక, హెచ్ సీయూ పులులు, జింకలను ఇబ్బంది పెడుతున్నారని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తపన పడుతున్నారు అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఇక్కడ భూమి తీసుకున్నందుకు మరో చోట భూమిని యూనివర్సిటీకి ఇచ్చారని తెలిపారు. 400 ఎకరాల భూమి వెనక పాత్రధారులు, సూత్రధారులు ఉన్నారు.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు అని ఆయన ఆరోపించారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు షాక్

- న్యాయసభలో కీలక వాదనలు, కోర్టు కీలక వ్యాఖ్యలు
- స్పీకర్ నిర్ణయంపై కోర్టు సందేహాలు
- నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా కోర్టులు చూస్తూ ఉండాలా?
- నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా అంటూ వ్యాఖ్యలు

**హైదరాబాద్ ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**



పార్టీ ఫిరాయింపులు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై బుధవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయని జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. తెలంగాణ స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా తగిన చర్యలు తీసుకోలేదని సుప్రీంకోర్టులో ఇటీవల బీఆర్ఎస్ నేతలు పిటిషన్ దాఖలు చేశారు. ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై గత వారం వాదనలు ముగిశాయి. తాజాగా స్పీకర్ తరఫున రోహత్గీ వాదనలు వినిపిస్తూ పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. "స్పీకర్‌కు రాజ్యాంగం కల్పించిన విశేషాధికారాలను కోర్టులు హరించలేవు. ఒకసారి ఆయన నిర్ణయం తీసుకున్నాకే జ్యుడిషియల్ సమీక్షకు అవకాశముంటుంది. స్పీకర్ కాలపరిమితితో నిర్ణయం తీసుకోవాలని కోర్టు చెప్పడం భావ్యం కాదు. ఒకవేళ సూచనలు చేస్తే స్వీకరించాలా? లేదా? అనేది స్పీకర్ నిర్ణయమే. ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయలేదు'' అని ముకుల్ రోహత్గీ వాదించారు. అనంతరం జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా? ఆయనకు విజ్ఞప్తి చేయడమో.. ఆదేశించడమో చేయలేమా అని ప్రశ్నించారు. అనంతరం రోహత్గీ స్పందిస్తూ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన వారంలోనే పిటిషన్ వేశారన్నారు. ఒకదాని తర్వాత మరొక రిట్ పిటిషన్లు దాఖలు చేస్తూ వచ్చారని.. కనీసం ఆలోచించే అవకాశం కూడా లేకుండా పిటిషన్లు వేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ముకుల్ రోహత్గీ వాదనల్లో జస్టిస్ బీఆర్ గవాయ్ జోక్యం చేసుకున్నారు. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయని చెప్పారు. నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోతే కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా? అని ప్రశ్నించారు. ఫిరాయింపుపై పిటిషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించలేరని రోహత్గీ అన్నారు. "2024 మార్చి 18న పిటిషనర్లు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. 2025 జనవరి 16న 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. స్పీకర్ తన విధులు నిర్వర్తిస్తున్నారు'' అని కోర్టుకు తెలిపారు.

# కాసుల కక్కుర్తితో హెచ్ సీయూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు

- హెచ్ సీయూ భూముల కోసం పోరాడుతున్న విద్యార్థుల అరెస్టులను ఖండిస్తున్నాం..
- ఉద్యమంలో పాల్గొనే విద్యార్థులను పెయిడ్ బ్యాచ్ అని పిలవడం దారుణం..
- ఈ భూముల విషయంలో కాంగ్రెస్-బీజేపీ ఒక్కటే అనేది బయటపడింది: జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**




హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెంట్రల్ యూనివర్సిటీ భూముల కోసం పోరాడుతున్న విద్యార్థులను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం అన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొనే విద్యార్థులని పెయిడ్ బ్యాచ్ అంటూ పిలవడం దారుణం అని పేర్కొన్నారు. పేమెంట్లతో పదవులు తెచ్చుకున్న మీరు విద్యార్థుల గురించి మాట్లాడే అర్హత లేదు అని తేల్చి చెప్పారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం ఆపండి అని కాంగ్రెస్ ఎంపీ కార్తి చిదంబరం మాట్లాడారు.. ఈయన కూడా పేమెంట్ లు తీసుకొని మాట్లాడారా అని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. ఇక, భారతీయ జనతా పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. ఒక్క నిమిషంలో పోలీసులను బయటకు పంపొచ్చు అని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. కానీ, బీజేపీ మొసలి కన్నీరు కారుస్తుంది.. బీజేపీ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని ఈ విషయంలో బయట పడింది అని ఆరోపించారు. డ్రోన్ కెమెరాలు ఎగరేస్తే 500 రూపాయల ఫైన్ వేయొచ్చు అని సీఎం అన్నారు.. కానీ, ఇప్పుడు డ్రోన్ లు ఎగుర వేశారని విద్యార్థులను అరెస్ట్ చేశారు అని పేర్కొన్నారు.

## మహనీయుల చరిత్ర
# తెలిస్తేనే మార్పు సాధ్యం.



- ఓటు విలువ తెలిస్తే పాలకులం మనమే ఉండేవాళ్లం.
- ఓట్లు సీట్ల కోసం ఏనాడు ఆలోచన చేయలేదు.
- బీఆర్ఎస్ సర్కార్‌లో మహనీయుల చరిత్రకు కార్యచరణ.
- సర్వాయి పాపన్న ఉద్యమ స్ఫూర్తిని ముందుకు కొనసాగిస్తం.
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.

**మంథని,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):** అట్టడుగు వర్గాల కోసం ఆనాడు త్యాగం చేసిన మహనీయుల చరిత్ర తెలుసుకుంటెనే మంథని నియోజకవర్గంలో మార్పు సాధ్యమవుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆవిర్భావం చెందిన బీఆర్ఎస్ పార్టీ పోరాటయోధులైన సర్వాయిపాపన్న,చాకలి ఐలమ్మ,దొడ్డి కొమురయ్య లాంటి మహనీయుల స్ఫూర్తి,ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆలోచనా విధానాలతో తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు.సాధించుకున్న తెలంగాణలో కొద్ది మేరకే మహనీయుల చరిత్రను చెప్పగలిగామన్నారు.కేసీఆర్ నాయకత్వంలో పదేండ్లలో ఓ వైపు నీళ్లు నియామకాలు,నిధులు సాధించుకుంటూనే మరోవైపు చరిత్రకారులు,ఉద్యమకారులతో పాటు బహుజనుల చరిత్రను వెలికితీశామన్నారు.ఆనాడే గోల్కొండ ఖిల్లాను స్వాధీనం చేసుకున్న పోరాటవీరుడు సర్వాయి పాపన్న అని,అది బీసీ వర్గాల ఆత్మగౌరవానికి సంబంధించిందన్నారు.అయితే మంథని నియోజకవర్గంలో మహనీయుల చరిత్రను దాచిపెట్టారని,అనేక ఏండ్లుగా మహనీయుల చరిత్రను తెలుసుకోకపోవడం మూలంగానే చరిత్రహీనులు రాజ్యమేలుతున్నారని అన్నారు.ఇక్కడ రాజ్యాంగం,మహనీయుల చరిత్ర తెలుసుకోకపోవడమే బానిసత్వానికి ముఖ్య కారణమైందన్నారు.రాజ్యాంగం,ఓటు విలువ తెలిసి ఉంటే మనమే పాలకులుగా ఉండేవాళ్లమని ఆయన గుర్తు చేశారు.ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ మహనీయుల చరిత్రను చాటి చెప్పాలన్నదే తన ముఖ్య ఉద్దేశ్యమని,అయితే తాను ఓట్ల కోసమే మాట్లాడుతున్నట్లు కొంతమంది ఆలోచన చేశారని,కానీ తాను ఓట్లు,సీట్ల కోసం పుట్టలేదనే విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు.ప్రస్తుత పాలకుల వైఫల్యాల మూలంగా కనీస సౌకర్యాలు కూడా అందడం లేదని ఆయన అన్నారు.సర్వాయి పాపన్న దొడ్డి కొమురయ్య,చాకలి ఐలమ్మ,సావిత్రీబాయి పూలే లాంటి మహనీయులు అంటే ఎవరో తెలువాలని,అప్పుడే నియోజకవర్గంలో మార్పు వస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.సర్ధార్ సర్వాయి పాపన్న ఉద్యమ స్ఫూర్తిని నియోజకవర్గంలో ముందుకు కొనసాగిస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.



# గతి తప్పిన గౌడన్న బతుకులు..!

- కష్టాల కడలిలో కాలం వెల్లదీస్తున్న కల్లుగీత కార్మికులు..
- ప్రభుత్వాలు మారిన తలరాతలు మారలేదని ఆవేదన.
- ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ కుటుంబాల విన్నపం.


**ముత్తారం,పెద్దపల్లి,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**



కొన్ని వందల సంవత్సరాల క్రితం ఏర్పడింది కల్లుగీత వృత్తి.దీనినే నమ్ముకుని ఇప్పటికి కొన్ని వేల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. పల్లెలలో ఈ వృత్తిని నమ్ముకుని ఎక్కువగా ఉన్నారు.ఈ వృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగించే గీతకార్మికుల కుటుంబాలు పూర్వం చాలా వైభవంగా,ఉన్నతంగా ఉండేవి.నాటి గౌడకుల వృత్తి వ్యవస్థలో గీతకార్మికులే మూలస్థంబాలుగా ఉండేవారు.గీతకార్మికులకు గౌడకుల వృత్తికి వీడదీయరాని సంబందం వలనే "గౌడ్ అంటే కల్లు" "కల్లుఅంటే గౌడ్ అనే నానుడి వాడుకలో ఉంది. పూర్వం ఈ వృత్తికి గౌరవ మర్యాదలు మెండుగా ఉండేవి.నేడు ఆ పరిస్థితులు భిన్నంగా మారి ఆరిపోతున్న ఇంటి దీపాన్నీ కాపాడలేక పోవటమే గాక గీతన్నల బతుకులకు భరోసా కరువై వృత్తికి రక్షణ లేకపోయింది.పాలకులకు చిత్తశుద్ధి లేకుండా పోయింది.బీరు బ్రాండి షాపులు గల్లీకొక్కటి ఉండి కల్లు కుండను వెక్కిరిస్తున్నాయి. గీత బతుకులలో మార్పులేక పాలకులకు చిన్న చూపుకు ఎక్కి ఎక్కి ఏడ్చిన కష్టజీవుల కల్లుకుండ ఏమి పాపం చేసిందని గీతకార్మికులు ఆవేదన పడుతున్నారు.నేటి గీతకార్మికుల స్థితిగతులు చిద్రమై,అస్తవ్యస్తంగా ఉన్నాయి.గౌడ కులవృత్తి అదమ పాతాళంలో పడిపోయింది.నిత్యం గౌడన్నల మరణవార్తలు చూడని పేపర్లు లేవు.ఆ దయనీయమైన బతుకుల ప్రమాదపు వార్తలు తెలుపని చూపని చానళ్ళు లేవు.ఇవి చూస్తూ ఏమిచేయలేని నిస్సహాయా స్థితిలో గౌడజాతి ఉందనడంలో ఏలాంటి సందేహంలేదు.ఈవృత్తిని 19ఏళ్ళ నుంచి దాదాపు 75 సంవత్సరాల వయస్సు కలవారు సైతం ఈవృత్తిని చేస్తున్నారు.బతుకు జీవన పోరాటంలో ప్రతి రోజు ఏదో ఒక మూలన పిట్టలా రాలిపోతున్నారు.తాడు ఎక్కే క్రమంలో మోకుజారిన,కాలుజారిన,చెట్టు విరిగిన,పురుగు ముట్టిన మరుక్షణం ప్రాణం గాలిలో కలుస్తుంది. ప్రాణానికి విలువలేదు.బతుకు మీద నమ్మకం లేదు.ఇంత ప్రమాదమైన వృత్తిని వదులుకోలేక కుటుంబాలను పోషించలేక జీవచ్ఛవంలా బతుకుతున్నారు.గీతన్నల శరీరం ఓ దెబ్బల కొలిమై, వారి చేతులు నెర్రెలు బారి పగుళ్ళతో ఉంటాయి. వృత్తి చేసేవారి కుటుంబాలలో బాధలు వర్ణాతీతం ,మరణించిన వారు ఇంటి పెద్ద దిక్కు కోల్పోయి బతుకులు ఆగం అయినవారు కొందరైతే వికలాంగులుగా మారినవారు మరికొందరు.అవిటివాళ్ళుగామారి అనాదలైనవారు మారేందరో ఉన్నారు. బతుకు భరోసా అయిన భర్తలను కోల్పోయి వితంతువులు గా మారి ఎన్నో ఇబ్బందుల నడుమ గీతకార్మికుల కుటుంబాలు ఇబ్బంది పడుతు సతమాతమవుతున్నారు.అనాదిగా వస్తున గీతవృత్తిని సవ్యంగా చేసుకునే విధంగా చూసి ప్రభుత్వాలు వృత్తి రక్షణ కల్పించాలి.ప్రతి గౌడ సొసైటికి 10 ఎకరాల భూమిని కేటాయించి తాటి,ఈత వనాల పెంపకానికి నీటివసతి కల్పించాలి.హైబ్రీడ్ తాటి ఈతచెట్లు ఉచితంగా పంపిణీ చేయాలి.గీతకార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే యాభై లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. ప్రతి గీతకార్మికునికి వృత్తిపరంగా 5000 రూపాయలపింఛన్ ఇవ్వాలి.గీతకార్మికులకు టూవీలర్ వెహికల్స్ ఇచ్చి ఆదుకోవాలి.నీరాస్టాల్ ఏర్పాటు చేసి వాటికి గౌడకులస్థులను భాగస్వామ్యులను చేయాలి.గౌడ నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశాలు కల్పించాలి.గౌడ కార్పోరేషన్ ఏర్పాటు చేసి గౌడ యువతకు చేయూతనివ్వాలి.ప్రభుత్వాలు మారాయి నాయకులు మారారు.కానీ తరాలు మారిన గీతన్నల తలరాతలు మారలే.ఇప్పటికైన పాలకులు గౌడన్నల పట్ల చిత్తశుద్ధితో వారి మొరలను ఆలకించి గీతకార్మికుల బతుకులు బాగుకై,సంక్షేమానికై సమగ్రమైన కార్యచరణ చేస్తారని కోరుకుందాం.గౌడ అస్తిత్వామూలాలను ప్రభుత్వాలు కాపాడాలని గీతాకార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కల్లూగీత కార్మికులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



గట్టు మహేష్ గౌడ్.
సీనియర్ జర్నలిస్ట్. పెద్దపల్లి జిల్లా.
సెల్ : 8008398069.





## ఎంగేజ్మెంట్ పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలే శేఖర్ రెడ్డి

వలిగొండ,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం): బోనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన వెంకటనారాయణ చారి కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ విద్యాలయలో మాస్టర్ చెఫ్ పోటీలు

**రుచికరమైన వంటకాలతో పాల్గొన్న ప్రీ ప్రైమరీ చిన్నారుల తల్లులు**

**ప్రత్తిపాడు,ఏప్రిల్ 02 (ప్రజాక్షేత్రం):**కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ నందు బుధవారం ప్రీ ప్రైమరీ చిన్నారుల తల్లిదండ్రులు వివిధ రకాలైన వంటలు చేసి మాస్టర్ చెఫ్ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటిల్లో చిన్నారుల తల్లులు బి.నాగలక్ష్మి,జి.చిన్నారి, టి.నాగలక్ష్మి,ఎన్.అరుణ,ఎన్.దుర్గా భవాని,ఎస్.చంద్ర, బి.గంగా వర్షిణి,ఐ.దేవి,కె.అదస్సా పాల్గొని బీట్రూట్ దోస,కూరగాయల ఉప్మా,పోహా,హల్వా,వెజ్ బిర్యానీ,బీట్రూట్ కర్రి, కొబ్బరి అచ్చు,ఆలు కర్రి మొదలగు రుచికరమైన వంటకాలను తయారు చేసి తీసుకొచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లులకు మాస్టర్ చెఫ్ అవార్డు మరియు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ శ్రీ ప్రతిభ విద్యాలయ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అందించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు తల్లులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ నాగేశ్వరావు, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సుజాత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆషారాణి,సుధా, అనంతలక్ష్మి,దుర్గాదేవి,రాజేశ్వరి, వీరాస్వామి,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.




## చివరి ఆయకట్టు వరకు
# సాగు నీరు చేరేలా చర్యలు.

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
- ఎస్సారెస్పీ కాల్వలను తనిఖీ చేసిన కలెక్టర్.

**మంథని,పెద్దపల్లి,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**చివరి ఆయకట్టు వరకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కమాన్ పూర్,పెద్దపల్లి ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు.పెద్దపల్లి మండలం రంగాపూర్ 43.5 కిమీ వద్ద ఎస్సారెస్పీ డీ 83 కాలువను,కమాన్ పూర్ మండలం గుండారం వద్ద ఆర్.ఎస్.బీ కెనాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఎస్సారెస్పీ నుంచి విడుదలయ్యే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని,చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని,రైతులకు అవసరమైన సాగునీటి సరఫరాలో ఎలాంటి అవాంతరాలు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు.చివరి విడత నీటి విడుదల జరుగుతున్నందున ఎక్కడ పోలాలు ఎండిపోకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. కాల్వలో సిల్ట్ తొలగింపు,చిన్న చిన్న మరమ్మత్తులకు ప్రతిపాదనలు అందిస్తే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎస్.ఈ. సత్య రాజ్ చంద్ర,జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కే.శ్రీనివాస్,ఈ.ఈ మంథని బలరామయ్య,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## అడవిశ్రీరాంపూర్ లో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు.

**ముత్తారం,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బుధవారం వర్ధంతి సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన వీరుడు సర్వాయి పాపన్న రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు,జాగీర్దాల అరాచకాలను సహించలేక కత్తి పట్టిన వీరుడని,దళిత,బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామన్య బహుజన వీరుడు పాపన్న గౌడ్ అన్నారు.సర్వాయి పాపన్న వందల ఏండ్ల క్రితమే గోల్కొండ కోటపై జెండా ఎగర వేశాడని,రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేశాడు అని కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను గౌడ కులస్తులతో పాటు నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గట్టు రమేష్ గౌడ్,గట్టు సదయ్య గౌడ్,సట్ల సతీష్ గౌడ్,దేశ్ని రవీందర్ గౌడ్,ఏగొలపు కుమారస్వామీ గౌడ్,గట్టు మహేష్‌గౌడ్ లతో పాటు గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.



## గ్రూప్1 ర్యాంకర్ ను అభినందించిన
# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**మంథని,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**గ్రూప్1 పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన మంథనికి చెందిన విద్యార్థిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన ఛాంబర్ లో తనను కలిసిన గ్రూప్1 అభ్యర్థి జక్కుల అరుణ్ కుమార్ ను అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 పోటీ పరీక్షల్లో మంథని మండలం ఖాన్ సాయి పేట గ్రామానికి చెందిన జక్కుల అరుణ్ కుమార్ రాష్ట్రస్థాయిలో 114వ ర్యాంకు,మల్టి జోనల్ 1 స్థాయిలో 64వ ర్యాంకు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంతోషం వ్యక్తం చేస్తూ సంబంధిత విద్యార్థిని,అతని తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్,తల్లిదండ్రులు మల్లేశ్వరి,లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




## ఆరూరులో బొడ్రాయి భూమి పూజ ప్రారంభోత్సవం చేసిన సీఎన్ రెడ్డి

**వలిగొండ,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో, బొడ్రాయి పునర్నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభోత్సవం చేసిన, ప్రముఖ పారిశ్రామికవేత్త బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీఎం రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి,చిట్టేడి దామోదర్ రెడ్డి,తుమ్మల సంతోష్,మాజీ సర్పంచ్ జి నకల దానయ్య,బండారు నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ పోలేపాక చమ్మయ్య,ఆవుల బిక్షపతి,ఆవుల స్వామి,కృష్ణ యాదవ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నికాల్పూర్ లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

**నిజామాబాద్, ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**జాతీయ మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మరియు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం డొంకేశ్వర్ మండలం నికాల్పూర్ గ్రామం లో జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం నిర్వహించి గ్రామంలో పాదయాత్ర చేసి రాజ్యాంగ పరిరక్షణ కొరకు ప్రజలను చైతన్యం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో డొంకేశ్వర్ మండల ఇంచార్జ్ పంచ రెడ్డి చరణ్,డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిసెరం భూమేష్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## లక్కంపల్లి గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఏసీపీ

**నిజామాబాద్, ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**నందిపేట్ మండల పరిధిలోని లక్కంపల్లి గ్రామస్తుల సహాయంతో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసీబీ మాట్లాడుతూ సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవడం ప్రతి ఒక్క పౌరుడి ప్రథమ బాధ్యత గుర్తుంచుకొని ప్రతి గ్రామంలో ప్రతి అపార్ట్మెంట్లో పట్టణంలో అందరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.మన ఇంటికి ఒక్క సీసీ కెమెరా ఉంటే 100 మంది పోలీసులతో సమానమని ఈ సీసీ కెమెరాల ద్వారా నేరాలను తగ్గించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ఆక్రమణకు గురవుతున్న కొత్త బావిని పునరుద్ధరిస్తామని రాజ కుటుంబాలకు హామీ ఇచ్చిన కలెక్టర్

**ఆక్రమణకు గురైన చారిత్రక బావిని సందర్శించిన రాజా వంశీయులు**



**గద్వాల,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**జోగులాంబ గద్వాల్ జిల్లా పురాతన కట్టడాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాజ కుటుంబాలు(వారసులు) కొత్త బావిని పరిరక్షించాలని, పునరుద్ధరించాలని గత రెండు నెలలుగా జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళనలు కలిగిస్తున్నాయని గద్వాల పట్టణంలోని పురాతనమైన కొత్త బావినీ అలాగే అన్ని కట్టడాలను సంరక్షించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ను గద్వాల సంస్థానాధీశులు కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎంబి సంతోష్ సంస్థానాధీశుల కుటుంబాలతో మాట్లాడుతూ పట్టణంలోని ఇతర బావుల్ని ఎలా సంరక్షించామో అదే మాదిరిగా కొత్త బావిని కూడా సంరక్షించి పర్యాటక కేంద్రంగా మారుస్తామని అన్ని విధాల అన్ని అంగులతో తిరిగి పాత పురాతన స్థితికి వారం రోజుల్లో తీసుకువస్తామని ఆయన ఖచ్చితమైన హామీని ఇవ్వడం జరిగింది.బావిని ఆక్రమణ చేసిన వ్యక్తులతో కూడా మాట్లాడానని వారిని కూడా ఒప్పించడం జరిగింది. బావిని అన్ని విధాల సంరక్షిస్తామని గట్టి హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాజ కుటుంబాల వారసులు విక్రమ సువాసినీ రెడ్డి, వెంకట కృష్ణారెడ్డి,వెంకటాద్రి రెడ్డి,విక్రమ్ సింహారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాజ కుటుంబాల మైన మేము ఏనాడు రాజా వంశస్థులకు చెందిన ఆస్తులను కట్టడాలను ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేయలేదని ఏనాడో మా పెద్దలు వాటిని ప్రజల పరం చేశారని ఆ ఉద్దేశాన్ని లక్ష్యాన్ని తాము ఆటంక పరచలేదని అవి ప్రజలకు చెందాలని మేము భావిస్తున్నామని పట్టణంలోని అనేక బావుల్ని ఇప్పటికే ఆక్రమించుకున్నారని మిగిలిన కొన్ని బావులను కూడా రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై పౌరులపై పట్టణ వాసులపై ఉందని రాబోయే తరాలకు మా పెద్దల చారిత్రక నిర్మాణాలు,చరచరాస్తిని అందించామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త బావి దగ్గర బావిని పూడ్చిన విధానాన్ని మట్టిని చూసి ఇంత దారుణం జరుగుతుందని ఈ బావిని పూడ్చడానికి వారికి ఎలా మనసు ఒప్పిందో తెలియటం లేదని ఇంత దారుణానికి ఒడిగట్టారు ఇకనైనా ప్రజలు ప్రజాప్రతినిధులు గద్వాల సంస్థానానికి ఉన్న అపురూపమైన బలమైన పురాతన కట్టడాలని సంరక్షించుకోవాలని సంరక్షించుకోకపోతే చరిత్ర మనల్ని క్షమించదని ఎవరు ఆక్రమించుకున్న వారు చరిత్ర హీనులుగా మిగిలిపోయే స్థితి రాకూడదని వారు తీవ్ర ఆవేదనని వ్యక్తం చేశారు.తమ పెద్దలు చేసిన గొప్ప పురాతన సంపదను కాపాడుకోలేకపోయామని మీరైనా కాపాడమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు గత రెండు నెలలుగా జరుగుతున్న ఈ పరిణామం తమను ఎంతో కలిసివేసిందని ఇక ఈ వివాదానికి ముగింపు పలకాలని అందరికీ ఆవేదనతో విన్నవించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఫోరం పురాతన కట్టడాల పరిరక్షణ సమితి అధ్యక్షులు మోహన్ రావు, అఖిలపక్ష కమిటీ జిల్లా అధ్యక్షుడు నాగరదొడ్డి వెంకటరాములు,సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,సిపిఎం జిల్లా నాయకుడు నరసింహ,ఎస్వీ హనుమంతు మల్దకల్ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డి,ప్రజా సంఘాల నాయకుడు సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లడి గ్రామంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

**నిజామాబాద్,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండల పరిధిలోని కల్లడి గ్రామంలో జై బాపు..జై భీమ్..జై సంవిధాన్.!అనే నినాదంతో జరిగిన పాదయాత్రలో తిరుపతి గిరిజన స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన జెండా ఆవిష్కరణ చేసి,అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు సమాన హక్కులను అందించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయ పౌరుడిపై ఉందని అన్నారు.ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను ఎదుర్కొని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశం మొత్తం ఏకం కావాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ మున్సిపల్ సాయి రెడ్డి, ఆలూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, డిసిసి సెక్రెటరీ డేగ పోశెట్టి, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ నాయకులు శివ,మహేష్, కృష్ణ, వైస్ మల్లరెడ్డి,గంగారెడ్డి, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## నూతన ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

**నిజామాబాద్,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**ఆలూర్ మండల కేంద్రంలో నూతన ఎంపీడీవో కార్యాలయంను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి బుధవారం ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన మండల పరిషత్ కార్యాలయం ద్వారా 9 గ్రామాల ప్రజలకు పరిపాలన సులభంగా అవుతుందని మండల ప్రజలు పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.నిరుపేదలకు వేగవంతంగా ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలి. అలాగే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించి పనులను ప్రారంభించాలని అధికారులకు సూచించారు.ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ ఈ మండలం యొక్క పరిధిలోని గ్రామాలు వారికి సేవలు అందిస్తామని తమ సేవల కొరకు ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించగలరని కోరారు. ఎంపీడీఓ ఆర్మూర్ సాయిరాం,ఆలూర్ గంగాధర్, ఎంపీవో శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి,సూపరింటెండెంట్ లక్ష్మి,ఆర్మూర్ డిఎంహెచ్వో రమేష్,తహసీల్దార్ రమేష్,అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీలు,కాంగ్రెస్,బిజెపి నాయకులు తదితరులు పాలుగోన్నారు.



## తెలంగాణ మట్టి పౌరుషానికి ప్రతీక సర్వాయి పాపన్న గౌడ్

**సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘననివాళ్ళు అర్పించిన గౌడ సంఘం**

**మొయినాబాద్,ఏప్రిల్ 02 (ప్రజాక్షేత్రం):**గోల్కొండ కోటను ఏలిన ధీరుడు,ఓ సామాన్యుడిగా జన్మించి బానిసత్వాన్ని ధిక్కరించి దళిత,బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు,ఢిల్లీ సుల్తానులను,మొఘలులను సైతం ఎదిరించి పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నీవల్ల అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేనట్ల మల్లేష్ గౌడ్, మొయినాబాద్ మండల అధ్యక్షులు బస్వాపురం అంజయ్య గౌడ్, మొయినాబాద్ సొసైటీ చైర్మన్ చంద్రారెడ్డి,శ్రీరామ్ నగర్ గౌడ సంఘం మొలిగిద్ద మైపాల్ గౌడ్,ఉపాధ్యక్షులు రేట్ల మల్లేష్ గౌడ్, బసవపురం రాఘవేందర్ గౌడ్,సురంగల్ గౌడ సంఘం అధ్యక్షులు అశోక్ గౌడ్,ఎనకపల్లి అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ స్టేట్ యూత్ అధ్యక్షులు కౌకుంట్ల మల్లేష్ గౌడ్,మండల్ యువజన విభాగం అధ్యక్షుడు చేగురి విజయకుమార్ గౌడ్, కొండ బందయ్య గౌడ్,చిన్న మంగళవారం సుధాకర్ గౌడ్,సురంగల్ రాఘవేందర్ గౌడ్, చాకలి గూడెం దర్శన్ గౌడ్,పెద్ద మంగళారం శివయ్య గౌడ్,పెద్ద సంఖ్యలో గౌడ బంధువులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్

**జోగులాంబ గద్వాల్,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగాజిల్లా కలెక్టర్ కార్యాలయం లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## కొండాపూర్ ఆర్ఐ సస్పెన్షన్.

- తహసిల్దార్ నారాయణఖేడ్ కు బదిలీ
- ఆర్.ఐ తప్పుడు పంచనామా నివేదికతో సస్పెన్షన్వా
- రసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరులో అవకతవకలకు కలెక్టర్ ఆగ్రహం




**కొండాపూర్,ఏప్రిల్ 02 (ప్రజాక్షేత్రం):**వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరులో అవకతవకలకు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరు లో అవకతవకలకు పాల్పడిన కొండాపూర్ ఆర్ఐ మహాదేవు సస్పెన్షన్ , వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరు పర్యవేక్షణ నిర్లక్ష్యం కారణం గా తాసిల్దార్ ఏస్తేరు అనిత ను నారాయణఖేడ్ ఆర్ డి ఓ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారిగా బదిలీ చేస్తూ చేస్తూ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొండాపూర్ మండలం లో ఆర్ ఐ తప్పుడు పంచనామా నివేదిక ఆధారంగా తహసిల్దార్ వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరు చేశారు.ఈ విషయం కలెక్టర్ కు బాధితులు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపిన కలెక్టర్,ఆర్ ఐ ని సస్పెన్షన్ చేస్తూ తాసిల్దార్ ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు.

## జ్యోతి రావు పూలే జయంతిని జయప్రదం చేయాలి:ధరూర్ బీఎస్పీ నాయకులు

- జ్యోతి రావు పూలే జయంతిని జయప్రదం చేయాలి:ధరూర్ బీఎస్పీ నాయకులు
- కరపత్రాలను విడుదల చేసిన ధరూర్ మండల బిఎస్పీ నాయకులు



**ధరూర్,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ధరూర్ మండల నాయకులు దేవన్న అన్నారు. ఈ మేరకు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని పార్టీ ధరూర్ మండల నాయకులు దేవన్న ఆధ్వర్యంలో బుధవారం ఉప్పేర్ గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..దేశంలో విద్యాభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో హంటర్ కమిషన్ సంప్రదించి విద్య కోసం నిరంతరం కృషి చేసిన మహాపురుషుడు మహాత్మ జ్యోతిబాపూలే అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని.. విద్య ద్వారానే కుల నిర్మూలన జరుగుతుందని భావించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. బడుగు,బలహీన వర్గాల ప్రజల కొరకు విద్యను నేర్పించాల్సిన అవసరం ఉందని భావించి.. చిన్నతనంలోనే సావిత్రిబాయి పూలేని వివాహమాడి ఉపాధ్యాయురాలుగా తయారు చేసిన ఘనత కేవలం పూలే గారికి చెందుతుందన్నారు.మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు విద్య వ్యాప్తికై అహర్నిశలు కృషి చేశారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. అలాంటి త్యాగమూర్తులను స్మరించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను వచ్చే నెల 11వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ నాయకుల కార్యకర్తలు,హాజరై విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బోయ మూర్తి, ఫేమస్ రంగన్న,ఊశన్న, నరసింహ,పరిష రాముడు, హనుమంతు,పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని ముగ్గురు పిల్లల్ని చంపిన కన్నా తల్లి..

- పోలీసుల అదుపులో హంతకురాలు రజిత అలియాస్ లావణ్య,ప్రియుడు సూరు శివ కుమార్
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**కొండాపూర్,ఏప్రిల్ 02 (ప్రజాక్షేత్రం):**సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. రజిత @లావణ్యకు ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం చదువుతున్న సమయం (2013) లో తనకన్నా వయస్సులో 20 సంవత్సరాలు పెద్ద వాడైన అవురి చింతల చెన్నయ్య తండ్రి లేట్ రామయ్యతో వివాహ జరిగింది. వీరికి ముగ్గురు (1. A. సాయి కృష్ణ, వయస్సు: 12 సం,లు, 2. A. మధుప్రియ, వయస్సు: 10 సం,లు, 3. A. గౌతమ్, వయస్సు: 8 సం,లు) పిల్లల సంతానం కలదు. వీరి స్వస్థలం మెధక్ పల్లి గ్రామం, తలకొండపల్లి మండల్, రంగారెడ్డి జిల్లా. గత 3సంవత్సరాల క్రితం అమీన్పూర్ గ్రామం, బీరంగూఢ, రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటూ చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్ గా,రజిత అలియాస్ లావణ్య ప్రైవేట్ స్కూల్ టీచర్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సుమారు 6 నెలల క్రితం రజిత అలియాస్ లావణ్య 10వ తరగతి క్లాస్మేట్స్ అందరూ కలిసి గెట్ టూ గెదర్ పార్టీ జరుపుకుందామని ప్లాన్ చేసుకుంటున్న సమయంలో తన 10వ తరగతి క్లాస్ మేట్ అయిన శివతో స్నేహం మరితగా ఏర్పడి రోజు చాటింగ్, కాల్స్, వీడియో కాల్స్ మాట్లాడేవారు. చాలా సార్లు శారీరకంగా కూడా కలవడం జరిగింది. రజిత అలియాస్ లావణ్యకు, చెన్నయ్యకు ఎక్కువ ఏజ్ గ్యాప్ ఉండడం వల్ల మొదటి నుండే రజితకు చెన్నయ్య అంటే ఇష్టం ఉండేది కాదు. తరచూ గొడవలు పడేవారు. శివ కలిసినప్పటి నుండి రజిత జీవితం ఆనందంగా ఉందని, శివకు పెళ్లి కాకపోవడంతో ఎలాగైనా అతన్ని పెళ్లి చేసుకుని జీవితాంతం సుఖంగా ఉండాలని అనుకొని, పెళ్లి చేసుకోమని శివను ఆడగగా ఒకవేళ రజితకు పెళ్లి కాకపోయి ఉంటే, పిల్లలు లేకుంటే ఉంటే ఒంటరీగా తనతో వస్తా అంటే ఖచ్చితంతా పెళ్లి చేసుకుంటా అని చెప్పడంతో, శివ ను పెళ్లి చేసుకోవాలంటే పిల్లల అడ్డు తొలగించుకోవాల్సిందే అని నిర్ణయించుకొని, తేదీ: 27.03.2025 సాయంత్రం 6: గంటలకు పిల్లలను చంపేస్తాను అని శివకు చెప్పగా ఆ పనిని త్వరగా పూర్తి చేయమని అనడంతో.. అదే రోజు రాత్రి తన భర్త భోజనం చేసి రాత్రి 10.00 గంటలకి ట్యాంకర్ తీసుకొని చందానగర్ వెళ్ళగా అదే మంచి సమయం అని భావించి, మొదటగా పెద్ద కొడుకు సాయికృష్ణ ను, కూతురు మధుప్రియ ఆతర్వాత చిన్న కొడుకుని గౌతమ్ ను ఇలా ముగ్గురిని ఒకరి తరువాత ఒకరిని ముక్కు, మూతిపై టవల్ వేసి, చేతితో గట్టిగా అధిమి పట్టుకొని, ఊపిరాడకుండా చేసి, చంపి వేసినట్లు విచారణలో తేలింది. ఏ1, ఏ2 లు కుట్ర పన్ని పిల్లల్ని అడ్డు తొలగించుకోవాలని ఏ2 ప్రొత్సహించగా ఏ1 అత్యంత కిరాతకంగా ముగ్గురు పిల్లలను ఊపిరాడకుండా చేసి చంపివేసిందని, నిందితులిద్దరిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, రిమాండుకు తరలించడం జరుగుతుంది అన్నారు. నిందితుల వివరాలు: A1: రజిత @ లావణ్యకు భర్త చెన్నయ్య, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్త: ప్రైవేట్ స్కూల్ టీచర్, నివాసం రాఘవేంద్ర కాలనీ, బీరంగూడ గ్రామం, అమీన్పూర్ మండలం, స్వస్థలం మెధక్ పల్లి గ్రామం, తలకొండపల్లి మండల్, రంగారెడ్డి జిల్లా. A1: సూరు శివ కుమార్ తండ్రి రాములు, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: గోడుకొండ్ల గ్రామం, చింతపలి మండలం, నల్గొండ జిల్లా. ఈ ప్రెస్ మీట్ నందు పటాన్ చెర్వు డియస్పీ రవీందర్ రెడ్డి, అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్, పటాన్చెర్వు డిఐ రాజు ఇన్స్పెక్టర్, అమీన్పూర్ ఎస్ఐలు సోమేశ్వరి తదితరులు ఉన్నారు.

## సన్న బియ్యాన్ని అమ్ముకుంటే అంతే సంగతులు:ఎమ్మెల్యే పైడి

**లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి**

**నిజామాబాద్,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**ఆలూర్ మండల కేంద్రంలో సన్న బియ్యాన్ని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి బుధవారం రేషన్ షాప్ వద్ద లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఐదు కిలోల బియ్యాన్ని ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కిలో మాత్రమే బియ్యాన్ని ఇస్తుందని దీనితో ఒక లబ్ధిదారులకు 6 కిలోల బియ్యం చేరుతున్నాయని అన్నారు.పేదలను దృష్టిలో పెట్టుకొని బిజెపి ప్రభుత్వం సన్నబియాన్ని అందరికీ అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ఒక కిలోకి 40 రూపాయలు నరేంద్ర మోడీ ఇస్తే 10 రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇస్తున్నాడని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వమే ఈ నిర్ణయం ఉన్నది కాదని బిజెపి,కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలూర్ మండల తహసిల్దార్ రమేష్,బిజెపి మండల అధ్యక్షులు సూర శ్రీకాంత్,మాజీ అధ్యక్షులు గిరీష్,డాక్టర్ అరుణ్,హరీష్,నడిశేరం మల్లయ్య,మనీష్ రెడ్డి,మెట్టుపల్లి నారాయణ,కిషోర్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తుంది:ఏఐవైఎఫ్

**మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్**



**వలిగొండ,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**అఖిల భారత యువజన సమాఖ్య వలిగొండ మండల నాలుగవ మహాసభలు శివశక్తి ఫంక్షన్ హాలులో జరిగాయి.ఈ మహాసభకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్ ,పెరబోయిన మహేందర్ పాల్గొని మాట్లాడుతూ ఏఐవైఎఫ్ సామాజ హితాన్ని ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర రాష్ట్ర పాలకుల తీరును నిరసిస్తూ నిరంతరం పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తుందని రాజీలేని పోరాటాలు చేస్తుందని అన్నారు.ప్రధానంగా గ్రామాల్లో యువత బెట్టింగులకు వివిధ ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,యువత మంచి మార్గంలో నడవాలని అన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని అన్నారు.అనంతరం నూతన మండల కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులుగా మారోజు నరసింహ చారి,మండల కార్యదర్శిగా సుద్దాల సాయికుమార్,ఉపాధ్యక్షులుగా కూరెళ్ల దేవేందర్,సహాయ కార్యదర్శిగా గుండె గాని నాగరాజు,కోశాధికారిగా మేడి దేవేందర్,15 మందితో కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో సలిగంజి కృష్ణ కుమార్,బాలగోని రాజు, కందుకూరి వినయ్,సలి గంజి ప్రదీప్,లక్ష్మీనారాయణ, మత్స్యగిరి,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట:ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు




**కొండాపూర్ ఏప్రిల్ 02 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బియ్యం పంపిణీ కొండాపూర్ మండలంలోని హరిదాస్పూర్ గ్రామంలో తాసిల్దార్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలోనే పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని,ఎన్నికల మేని ఫేస్టో లో పేర్కొన్నట్టు పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.సంపన్న వర్గాల ప్రజలు ఉద్యోగం చేసే వారు మాత్రమే సన్న బియ్యం తినేవారని,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాయం లో తెల్లకార్డు ఉన్న ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యం తినే అవకాశం కలిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 12 నెలల్లోనే మండలంలో పలు గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ మర్రి ప్రదీప్ మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలు కాంగ్రెస్ మండల నాయకులకు,ఇతర నాయకులకు,పత్రిక సోదరులు దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్,నరసింహారెడ్డి, యూత్ ప్రెసిడెంట్ అశోక్, కిషన్ నాయక్,మల్లారెడ్డి, రాజు,ప్రవీణ్ గోపాల్,నాగేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ లతో యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు:ఎస్సై భరత్ కుమార్ రెడ్డి.

**కొండాపూర్,ఏప్రిల్ 02 (ప్రజాక్షేత్రం):**

ఆన్లైన్ బెట్టింగ్‌లతో యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కొండాపూర్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లపై యువత బెట్టింగ్‌లకు పాల్పడుతూ.. ఆర్థికంగా నష్టపోయి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని చెప్పారు.ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,వాటి జోలికి వెళ్లరాదని తెలిపారు.గతంలో బెట్టింగ్‌లకు పాల్పడిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడినా,ఇతరులను ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.క్రికెట్ మ్యాచ్‌లను వినోదం కోసం చూడాలే తప్పా విషాదం కోసం కాదన్నారు.




## బొలెరో జీప్ డి కొట్టడంతో వృద్ధురాలు మృతి.

**శంకర్ పల్లి ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**శంకర్ పల్లి పట్టణంలో గణేష్ నగర్ కాలనీ చెందిన ఓ వృద్ధురాలికి బొలెరో జీప్ ఢీ కొట్టడంతో మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ రోడ్డులో జరిగింది. స్థానిక పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శంకర్ పల్లి పట్టణంలోనిగణేష్ నగర్ కాలనీకి చెందిన వడ్డే లక్ష్మమ్మ(70) మంగళవారం నాడు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో చేపల మార్కెట్ వద్ద రోడ్డు దాటుతుండగా బొలెరో జీప్ నెంబర్. ఏపీ 28 టీ 53 27 డ్రైవర్ అజాగ్రత్తగా వేగంగా నడపడంతో లక్ష్మమ్మకు ఢీ కొట్టిందని తెలిపారు. బలమైన రక్త గాయాలు కావడంతో శంకర్ పల్లి లోని గాయత్రి హాస్పిటల్కు తరలించగా అప్పటికే లక్ష్మమ్మ మృతి చెందిందని డాక్టర్లు తెలిపారని సిఐ చెప్పారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# సన్న బియ్యంతోనే పేదలకు అసలైన పండుగ

- **ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.**
- **ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున పంపిణీ**
- **సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్**

**హత్నూర మండలం ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆధ్వర్యంలో పేదలకు రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల అధికారంలో ఉండి రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తామని ప్రకటనలకే పరిమితమైతే కాంగ్రెస్ అధికారంలో వచ్చిన 15 నెలలోనే ఆచరణలో చేసి చూపిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం దొడ్డు బియ్యం పంపిణీ చేస్తున్నడంతో రాష్ట్ర ప్రభుత్వం ఖజానాపై రూ. 28 58 కోట్లు అదనపు భారం పడుతుంది. ఎంత భారం అయినా ప్రజల కోసమే ఈ ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. సంక్షేమ అభివృద్ధి సమపాల్యం అందించడం కాంగ్రెస్ వల్లే సాధ్యమని శ్రీమంతులే కాదు పేదలు కూడా సన్న బియ్యం తినాలని ప్రజా ప్రభుత్వం ఆకాంక్ష అదే ఇందిరమ్మ రాజ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దోళ్ల బియ్యం పేదలకు పంపిణీ చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే సాధ్యం

**టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.**

**కొండాపూర్,ఏప్రిల్ 02 (ప్రజాక్షేత్రం):**సంగారెడ్డి 28వ వార్డులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రారంభించారు. రేషన్ కార్డు ఉన్న నిరుపేదలందరికీ ధనవంతులు తినే నాణ్యమైన సన్న రకం బియ్యం అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి సంగారెడ్డి పట్టణంలోని 28వ వార్డులోని చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ దుకాణాలలో గత ప్రభుత్వంలో నాసిరకం బియ్యం సరఫరా కావడంతో ప్రజలు ఎవరు ఆ బియ్యం తినకపోవడంతో రీ సైక్లింగ్ జరగడం లేదా దళారుల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లడం జరుగుతుందన్న విషయాన్ని గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం రైతులకు సన్న రకం ధాన్యానికి రాష్ట్రంలో రైతుల వద్ద క్వింటాల్కు రూ 500 రూపాయలు బోనస్ గా అధికంగా చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. కొనుగోలు చేసిన సన్నరకం దాన్యం ను మరాడించి సన్న రకం ఎఫ్ ఆర్ కె బియ్యాన్ని రాష్ట్రంలో రేషన్ కార్డులు ఉన్న నిరుపేదలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున పంపిణీ నీ ముఖ్యమంత్రి ఉగాది రోజున ప్రారంభించారన్నారు.రేషన్ దుకాణంలో సన్న రకం బియ్యం పంపిణీ చేయడం వల్ల నిరుపేదలకు పౌష్టికాలతో కూడిన నాణ్యమైన సన్న బియ్యం అందుతాయి అన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లాలోని 846 రేషన్ దుకాణాల ద్వారా 3 లక్షల 78 వేల రేషన్ కార్డులకు చెందిన 12 లక్షల పైగా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తే సన్నబియ్యంలో పౌష్టికాలతో కూడిన (ఎఫ్ ఆర్ కె) బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.సన్న బియ్యం రేషన్ దుకాణాల్లో సరఫరా చేయడం వల్ల సన్న రకం పండించే రైతులకు మద్దతు ధరకు రూ రూ.500 అదనంగా అందడంతో పాటు ప్రజలకు నాణ్యమైన సన్నారకం బియ్యం అందుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోపాజి అనంత కిషన్,కూన సంతోష్,ప్రదీప్,డీలర్ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పోరాట యోధుడు సర్వాయి పాపన్న: శంకర్‌పల్లి పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సట్టగళ్ల సత్యనారాయణ గౌడ్

**శంకర్‌పల్లి ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని సట్టగల సత్యనారాయణ గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం శంకరపల్లి మున్సిపల్ పరిధిలో గల కల్లు దుకాణం ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలో జన్మించిన సర్వాయి పాపన్నగౌడ్ కులవృత్తి చేసుకుంటూ జీవించేవాడని చెప్పారు. తురుష్క, మొగలుల పాలనలో సైనికుల ఆగడాలను ఎదిరించి గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం

- **బెల్లంపల్లిలోని కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద ఏర్పాటు**
- **ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ జన్మదిన సందర్భంగా**

**బెల్లంపల్లి ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):** బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీ కేంద్రంగా నిర్వహిస్తున్న బాయిజమ్మ సాయి సనాతన ధర్మ భక్తి ప్రచార ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో పట్టణ శివారులోని కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద బుధవారం సాయంత్రం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ జన్మదిన సందర్భంగా ఈ చలివేంద్రాన్ని ప్రారంభించామని వ్యవస్థాపకులు డాక్టర్ శంకర్ రాజేశ్వరి తెలిపారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు.

**వరుసగా ఐదో ఏడాది..**

బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ ప్రారంభించి ఐదేళ్లు అవుతుంది. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమాలతో పాటు ప్రతి మంగళవారం బెల్లంపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వంద పడకల ఆసుపత్రిలో కూడా పెద్ద ఎత్తున అన్నదానం చేస్తున్నారు. అలాగే పేదలకు దుప్పట్ల పంపిణీ, స్వెట్టర్ల పంపిణీ తదితర కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలలో భాగంగానే ప్రతి సంవత్సరం కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది వేసవి వచ్చిన నేపథ్యంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద వరుసగా ఐదవ ఏడాది కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి, మేనేజర్ బొద్దున సతీష్, సేవకులు పోతరాజుల తిరుపతి,కాడపాక మహేందర్,తవిద్య,శ్రవిద్య, త్రయాక్షర్, మహర్షిత్, బిందు, శ్రావణి, శ్రీనిధి, శ్యామ్, అనిల్ భక్తులు, ప్రయాణికులు, బాటసారులు పాల్గొన్నారు.




## ఆర్బిఐ డిప్యూటీ గవర్నర్ గా పూనమ్ గుప్తా నియామకం

**హైదరబాద్,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):** ప్రపంచ బ్యాంకు మాజీ ఆర్థికవేత్త పూనమ్ గుప్తాను డిప్యూటీ గవర్నర్‌గా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బుధవారం నియమించింది. గుప్తా ఈ పదవిలో మూడేళ్ల పాటు ఉంటారు. గుప్తా ప్రస్తుతం (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్) డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్నారు. గుప్తా ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలిలో సభ్యురాలు.దీంతోపాటు 16వ ఆర్థిక సంఘం సలహా మండలి కన్వీనర్‌గా పనిచేస్తున్నారు. పూనమ్ అమెరికాలోని మేరీల్యాండ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థిక శాస్త్రంలో పీహెచ్ డి,మాస్టర్స్ డిగ్రీలను పొందారు.అంతే కాకుండా ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ సంపాదించారు. 1998లో అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రంలో ఆమె డాక్టరేట్ పరిశోధనకు ఎక్సిమ్ బ్యాంక్ అవార్డును కూడా అందుకున్నారు. ప్రస్తుతం,నలుగురు ఆర్బిఐ డిప్యూటీ గవర్నర్‌లు ఉండగా, వారిలో పూనమ్ గుప్తా, స్వామినాథన్ జె, టి రబీ శంకర్, యం రాజేశ్వర్ రావు కలరు.




## పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ కో ఆర్డినేటర్ గా ఆదర్శ్ రెడ్డి నియామకం

**పటాన్ చెరు ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ కో ఆర్డినేటర్ గా రామచంద్రాపురం పట్టణానికి చెందిన వెన్నవరం ఆదర్శ్ రెడ్డిని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించారు. బుధవారం ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ నేతల సమావేశంలో కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ లో ఈనెల 27న నిర్వహించే భారీ బహిరంగ సభకు సంబంధించి పార్టీ నేతలకు కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ రెడ్డి మాట్లాడుతూ... ఈ అవకాశం ఇచ్చిన మాజీ సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.




# చేవెళ్ల లో ప్రారంభమైన హనుమత్ దీక్ష

**చేవెళ్ళ ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**ఆధ్యాత్మిక చింతన ద్వారా మనిషికి ప్రశాంతత ఏర్పడుతుందని అర్చకులు అర్చకులు వాసుదేవ్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో బుధవారం చేవెళ్ల ప్రాంతానికి చెందిన భక్తులు హనుమాన్ జయంతి సందర్భంగా దీక్ష తీసుకున్నారు. ఈ సందర్భంగా వాసుదేవ్ మాట్లాడుతూ... హనుమాన్ దీక్ష వల్ల మానసిక ఏకాగ్రత సిద్ధిస్తుందని, అదేవిధంగా త్రికరణ శుద్ధి, మనసా వాచా కర్మణా.. పూజల వల్ల భగవంతుని అనుగ్రహం పొందుతారని తెలిపారు. దీక్ష చేయడం వల్ల మనిషిలో ఉన్న దుర్గుణాలు నశించి సద్గుణాలు వృద్ధి చెందుతుందన్నారు. హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా దేశం కోసం, ధర్మం కోసం హనుమాన్ దీక్ష తీసుకోవడం గొప్ప విషయం తెలిపారు. దీక్ష తీసుకున్న వారిలో గొంగుపల్లి రాఘవేందర్, అత్తెల్లి జగదీశ్వర్ రెడ్డి, విశ్వరూప చారి, చంద్రశేఖర్, వెంకటేష్, మద్దూరి నర్సింలు, బూర్ల సురేష్, శ్రీపాల్, మహేందర్, సాయిగణేష్ చారి, సురేందర్, నాగశివ చారి లు ఉన్నారు.



## శాంతి చర్చలకు వస్తాం.. కేంద్రానికి మావోయిస్టుల లేఖ

**హైదరాబాద్ ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):**మావోయిస్టులు ఒక్కసారిగా తమ స్వరం మార్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే మావోయిస్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని ఓ లేఖ విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ పేరుతో ఈ లేఖ విడుదలైంది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ కేంద్రానికి ఒక లేఖను విడుదల చేశారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ, జార్ఖండ్, మహారాష్ట్రలలో తక్షణమే కేంద్ర బలగాలు కాల్పులను నిలిపివేయాలని సదరు లేఖలో కోరారు. తాము కూడా కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకొస్తే అందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ మావోయిస్టులు ఆ లేఖలో స్పష్టం చేశారు.


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
కేంద్ర కమిటీ
పత్రికా ప్రకటన
తేం : 28.3.2025
శాంతి చర్చల కమిటీకి, దేశ ప్రజలకు విజ్ఞప్తి.

# తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తాం

- **ఎమ్మెల్యే మెఘా రెడ్డి**
- **రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



**వనపర్తి ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):** రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి నాణ్యమైన సన్న రకం బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తామని ఇది తెలంగాణలోని చారిత్రకమైనదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం, ఖిల్లా గణపురం , పెద్దమందడి మండలాలలో మరియు వనపర్తి జిల్లా కేంద్రంలోని పలు రేషన్ షాపులలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన ప్రభుత్వంలో నిరుపేదలు సైతం సన్న రకం బియ్యంతో నాణ్యమైన భోజనం చేయాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమతమని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదలకు మూడు పూటల భోజనం పెట్టాలనే ఉన్నత ఆశయంతో ప్రారంభించిన బియ్యం పంపిణీ కార్యక్రమం కాలక్రమేణ ప్రజలు దొడ్డు రకం బియ్యం తినకుండా అమ్ముకోవడంతో తిరిగి మిల్లులకు చేరి రీసైక్లింగ్ కావడం జరిగిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో శ్రీమంతులు తినే సన్న రకం బియ్యం ప్రతి పేదవాడు సైతం తినాలి అనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం కింద తెల్ల రేషన్ కార్డుల వారికి ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. దీని కొరకు కేంద్ర ప్రభుత్వం పై రూ . 5481 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం పై రూ.5173 కోట్ల భారం పడుతుందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 1,59,353 తెల్ల రేషన్ కార్డులు ఉండగా 5,22,367 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున సన్న రకం నాణ్యమైన బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మొత్తం 324 చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు 3309 మెట్రిక్ టన్నుల సన్న రకం బియ్యం అవసరం ఉంటుందనీ తెలియజేశారు. రాష్ట్రంలో ఆర్థిక స్థితిగతులు అంతగా బాగ లేకపోయినప్పటికీనీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తున్నామని తెలియజేశారు. త్వరలోనే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. జాతీయ ఉత్పత్తి పంపిణీ కేంద్రాల్లో గోపాల్ పేట, పెబ్బేరు మండలాల్లో సైతం సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహశీల్దార్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తమ సమస్యలను వినతి పత్రం ద్వారా మంత్రి సీతక్క కు తెలిపిన రైస్ మిల్లర్లు

**సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క**

**హైదరాబాద్,ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):** హైదరాబాదులో మంత్రి సీతక్క ను తెలంగాణ రైస్ మిల్లర్లు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను విన్నవించుకుని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైస్ మిల్లర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ధనవంతులు తినే సన్నబియ్యాన్ని ప్రతి పేదవాడికి అందించాలనే సదుద్దేశంతో సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇచ్చినటువంటి గొప్ప ప్రభుత్వానికి, రైతులకు మధ్యల అనుసంధానం అయినటువంటి రైస్ మిల్లర్లను పాలసీ తయారు చేసే సమయంలో ప్రభుత్వాలు, అధికారులు రైస్ మిల్లర్లను కూడా భాగస్వామ్యం చేసినట్లయితే గ్రౌండ్ లెవెల్ లో ఉన్నటువంటి నిజాలు తెలిసే అవకాశం ఉంటుంది.కానీ ఇంత పెద్ద వ్యవస్థలో నిర్ణయాలు తీసుకునే సమయంలో రైస్ మిల్లర్ల ప్రమేయం లేకపోవడం బాధాకరం అని రైస్ మిల్లు ఆవేదన వ్యక్తం చేశారు. సన్న రకం దాన్యంలో 67% బియ్యం పెట్టలేము అనేది అందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వానికి సహకరించాలని ఉద్దేశంతో కొంత నష్టం జరిగిన 2024 25 ఖరీఫ్ సీజన్లో ధాన్యం దిగుమతి చేసుకొని సన్నబియ్యం డెలివరీలు చేస్తున్నాము.కానీ ఈ రబి సీజన్లో వచ్చేటువంటి సన్నధాన్యం గాని దొడ్డు ధాన్యం గాని ఎండల తీవ్రత వల్ల నీటి ఎద్దడి వలన బాయిల్డ్ మిల్లర్లకు మాత్రమే పనికి వస్తాయి అది కూడా బాయిల్డ్ బియ్యం ఇవ్వడానికి మాత్రమే పనికి వస్తాయి కానీ ప్రభుత్వం మాత్రం సన్నధాన్యం దిగుమతి చేసుకొని రా బియ్యం ఇవ్వాలని చెబుతున్నారు.అధిక ఉష్ణోగ్రతల వల్ల నీటి ఎద్దడి వలన అవి పూర్తిగా రా మిల్లులలో మిల్లింగ్ చేస్తే నూకలుగా పరంగా మాత్రమే వస్తాయి బియ్యం రావు ఇది అందరికీ తెలిసిన విషయమే. కానీ ప్రభుత్వం మాత్రం రా రైస్ ఇవ్వాల్సిందే అని చెబుతున్నారు.ఇది నిజంగా రైస్ మిల్లర్లు ఒక్కడు కూడా మార్కెట్లో లేకుండా డిఫాల్ట్ గా మిగిలిపోయే ప్రమాదం ఉంది అందుకే నిజాయితీగా వ్యాపారం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సీజన్ కు సంబంధించి సన్నధాన్యం దిగుమతులు చేసుకోలేము రా బియ్యం ఇవ్వలేము అని మంత్రి సీతక్క కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.మంత్రి సీతక్క,సివిల్ సప్లై మినిస్టర్ ఉత్తంకుమార్ రెడ్డి తో మరియు సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పండించినటువంటి ఏ దాన్యమైన రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇచ్చినట్లయితే కేంద్ర ప్రభుత్వం అట్టి దాన్యముకు సంబంధించి బియ్యం సేకరణ చేయదు అందువల్ల ఇప్పుడు పండించిన సన్నధాన్యం మేం బాయిల్డ్ బియ్యం ఇస్తాము అన్నా కూడా సెంట్రల్ గవర్నమెంట్ ఎఫ్సీఐ వారు తీసుకోరు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో మిల్లర్లు ఉన్నారని తెలిపారు .ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద ప్రజలకు సేవ చేస్తా

**మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్**

**దౌల్తాబాద్‌ప ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):** దవి ఉన్నా లేకున్నా జీవితాంతం నిరుపేద ప్రజలకు ప్రజాసేవ చేస్తానని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. బుధవారం రాయపోల్, తిమ్మక్ పల్లి గ్రామంలో బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోని షాదుల్లా, అబ్దుల్లా మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆ కుటుంబాలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఆవేశంతో యువకులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని వారు ఆత్మహత్యలు చేసుకుంటే కుటుంబాలు అనాథలుగా మిగులుతాయని అన్నారు. ప్రజలకు ఆపద ఎక్కడ ఉంటే తాను అక్కడ ఉంటానని పదవులు ఎప్పుడూ ఎవరికీ శాశ్వతం కాదన్నారు. తనకు పదవి ఉన్నాలేకున్నా దుబ్బాక ప్రజలతో 30 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. తన ప్రాణం ఉన్నంత వరకు దుబ్బాక నియోజకవర్గ ప్రజలను ఎప్పుడు మరిచిపోనని ఆయన గుర్తు చేశారు. గ్రామాల్లో యువకులు తాగుడు,బెట్టింగులు అలవాటు పడి ఇలాంటి సంఘటన చోటు చేసుకుంటున్నాయని గుర్తు చేశారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిపిస్తే విద్యార్థులు పై చదువులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉంటే అందరూ సంతోషం వ్యక్తం చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు పర్వేజ్,బీఆర్ఎస్వి రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఇప్ప దయాకర్, చింతకింది మంజూరు, పరశురాములు యూసుఫ్, ఇషాక్, రాజు, షాదుల్, స్వామి, ధన్యకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పుస్తక ఆవిష్కరణ పంపిణీ కార్యక్రమం

- **ఒక నిరుపేద మహిళకు ఆర్థిక సహాయం అందజేత**
- **సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాలను రాష్ట్రమంతా ఏర్పాటు చేయాలి.**
- **శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ పిలుపునిచ్చారు.**

**శంకర్ పల్లి ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):** బుధవారం రోజున శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న ముదిరాజ్ సంక్షేమ సంఘం లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పుస్తకావిష్కరణ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది బీసీ నాయకులు జర్నలిస్టు మందుల నరసింహస్వామి కుమారుడైన శ్రీ నిశాంత్ ఈ పుస్తకాన్ని రచించడం జరిగింది. ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహావీరుడు అని పేర్కొన్నారు. మొగల్ కుదుబ్షా చక్రవర్తులు అణగారిన ప్రజలను పీడిస్తూ మాన ప్రాణలను కబళిస్తుంటే పాపన్న గౌడ్ వారిని కాపాడడం కోసమే జీవితం అంతా పోరాటం చేశాడని కొనియాడారు. గీతా కార్మికులకు కీర్తిని అందించి గోల్కొండకు రాజైన పాపన్న చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. శంకర్ పల్లి చౌరస్తాలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం పెట్టాలని జిల్లా గౌడ సంఘానికి శంకర్ పల్లి మండల సంఘానికి నరేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. జిల్లా గీతా కార్మిక అధ్యక్షులు ఉపాధ్యక్షులు శ్రీశైలం గౌడ్ రామకృష్ణ గౌడ్ రామకృష్ణ గౌడ్లు మాట్లాడుతూ పాపన్న గౌడ్ పుస్తకాన్ని రాసిన నరసింహస్వామి తనయుడు శ్రీ నిశాంత్ పేరు చిరకాల ఉంటుందని అభినందించారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ సభ్యులను నరేష్ కుమార్ ను ఎంతో ప్రశంసించారు. సామాజిక కార్యకర్త శృతి మాట్లాడుతూ పాపన్న గౌడ్ జీవిత చరిత్రలలోని సాహసాలను కొనియాడారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ మరకత శివలింగ భక్తులు ఆలయ పున నిర్మాణ స్వీకారకులు గా కోటి దీపోత్సవం లో రాష్ట్ర స్థాయి అవార్డు పొందడమే గాక తెలంగాణ ప్రభుత్వం నుండి కూడా ఉత్తమ పురస్కార ప్రతిభా అవార్డును పొందిన సమాజ సేవకుడని కొనియాడారు. టీచర్ కళావతి మాట్లాడుతూ పాపన్న గౌడ్ చరిత్రలను నేటితరం పిల్లలు అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీ జయరాం రెడ్డి జనరల్ సెక్రటరీ వేనేంద్ర చారి కోశాధికారి నరసింహ గౌడ్ సభ్యులు ఏం నాగమణి, మహేందర్ రెడ్డి, కరాటే రవి, పర్వేద, కండక్టర్ రాజు, మాణిక్యం, మండల గౌడ సంఘం ముఖ్య నాయకులు సత్యనారాయణ గౌడ్, రాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సట్ట గళ్ళ రాములు గౌడ్, శివశక్తి ప్రెసిడెంట్ సాయి కుమార్, పర్వేద గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ , టీచర్ సామాజిక కార్యకర్త ప్రేమ్ కుమార్ గౌడ్, ముకుందం గౌడ్, పాండు గౌడు, రాంపాల్ , జి నారాయణ గౌడ్, ఆదిత్య, చరణ్ , విద్యార్థులు, పాల్గొన్నారు.

సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆర్థిక సహాయం

పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన పేరిట ఒక నిరుపేద మహిళకు సేవా ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించడంతో స్పందించిన మండల జిల్లా, గీతా కార్మిక సంఘం నాయకులు శ్రీశైలం గౌడ్, రామకృష్ణ గౌడ్, పర్వేద గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, శంకర్ పల్లి శ్రీనివాస్ గౌడ్ , మరికొందరు మానవత్వంతో ఆర్థిక సహాయం అందించడం విశేషం



# రైతుల దాహార్తి కై ప్రతి షెడ్డులో తాగునీటి సౌకర్యం.

**శంకర్ పల్లి ఏఎంసి వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్.**

**శంకర్ పల్లి ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో గల మూడు షెడ్లలో రైతుల కొరకు త్రాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాసేపు చంద్రమోహన్ తెలిపారు. బుధవారం ఆయన ఏఎంసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ శంకర్ పల్లి మార్కెట్ లో ఉల్లిగడ్డ సీజన్ మొదలైందని చెప్పారు. ఉల్లిపాయలు తీసుకువచ్చే రైతుల కొరకు, వ్యాపారస్తులకు ప్రతి షెడ్ లో తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ ఉల్లిపాయలు సీజన్ 3 నెలల వరకు ఉంటుందని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎండి. సర్ తాజ్, కె. సుధాకర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు.



# అక్రమ అరెస్ట్‌లను ఖండిస్తూ నిరసన

**ఖమ్మం ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలంపాటను ఆపాలని ప్రశ్నించిన విద్యార్థులు సిపిఎం నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వర్ రావులు డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు, విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో సరిత క్లినిక్ సెంటర్ వద్ద దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమం జరిగింది. అంత కు ముందు పార్టీ జిల్లా ఆఫీస్ సుందరయ్య భవన్ నుండి నిరసన ర్యాలీ ప్రారంభమై,సరిత క్లినిక్ వరకు కోన సాగుంది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల యూనివర్సిటీకు సంబంధించిన భూములను ప్రభుత్వం వేలంపాటను తక్షణమే ఆపి విశ్వవిద్యాలయానికి భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. భూమిలోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశిస్తే పర్యావరణం దెబ్బతింటుందని జీవ వైవిధ్యం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు భవిష్యత్తులో నూతన భవనాలు వసతి గృహాలు కోర్సులు తదితర అనేక అవసరాలకు ఉపయోగపడే భూములను విశ్వవిద్యాలయానికే కేటాయించాలని డిమాండ్ చేశారు విద్యార్థులు ప్రజల న్యాయమైన డిమాండ్ ను ఆలోచన చేయకుండా ప్రశ్నించిన విద్యార్థులను రాజకీయ పార్టీలను నిరంకుశంతో అణచివేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ,M.సుబ్బారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్,బండి పద్మ , జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, S.నవీన్ రెడ్డి దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య, ఎస్ కే బషీరుద్దీన్, పార్టీ వన్ టౌన్, టూ టౌన్,3టౌన్ కార్యదర్శులు నాగుల్ మీరా,బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీనివాస్, పార్టీ కార్పొరేటర్ వెల్లంపల్లి వెంకట్రావు,జిల్లా నాయకులు ఆర్. ప్రకాష్, SK.సైదులు, మాచర్ల గోపాల్ K.అమరావతి, SFI జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, SFI అధ్యక్షులు పి. సుధాకర్, పాపారావు, ఎస్ కే ఇమామ్, గుమ్మడి బిక్షం, ఎస్కే అఫ్జల్, శ్రీమన్నారాయణ, మాచర్ల సైదులు, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ భాగం అజిత, నైరుణిస్తా బేగం తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

**మేడ్చల్, ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):** మేడ్చల్ మండల పరిధిలోని అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతామని మండల ఇన్చార్జి తాహసిల్దార్ సునీల్ కుమార్ అన్నారు.కాగా బుధవారం మేడ్చల్ మండల పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలో ఆయన పర్యటించి జనప్రియ వెంచర్ పేరుతో ఏర్పాటు చేసిన నిర్మాణాలలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించినట్టు తెలిపారు. అట్టి స్థలంలో ప్రభుత్వ స్థలమని బోర్డు సైతం ఏర్పాటు చేయించినట్లుగా ఆయన తెలిపారు.అదేవిధంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని గౌడవెల్లి,సుతారిగుడా గ్రామాల మధ్యలో ఉన్న చెరువు ఎఫ్ టీఎల్ సర్వే నంబర్ 208లో ఏర్పాటు చేసిన కాంపౌండ్ వాల్ నిర్మాణాలను రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు జేసీబీ సహాయంతో కూల్చివేశారు.అదేవిధంగా చెరువు శిఖంలో మట్టి పోసిన వెంచర్ నిర్వాహకులపై సైతం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చెరువు ఎఫ్ టీఎల్ లో మట్టిని పోసిన వెంచర్ నిర్వాకులు తక్షణమే అట్టి మట్టిని తీసివేయాలని ఆదేశించారు. లేనిపక్షంలో చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామన్నారు. దీంతోపాటు గుడ్లపొంచంపల్లిలోని ప్రభుత్వ స్థలంలో ఓ ప్రైవేట్ వెంచర్ నిర్వాహకులు అక్రమంగా ఆక్రమించుకొని 5గుంటల ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారనే విషయం కూడా తమ దృష్టికి వచ్చిందన్నారు.అట్టి స్థలాన్ని బుధవారం పరిశీలించినట్టుగా ఇన్ చార్జి తాహాసిల్దార్ సునీల్ కుమార్ తెలిపారు. విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.






# రోగులకు చామకూర గోపాల్ రెడ్డి పరామర్శ

**మేడ్చల్, ఏప్రిల్ 02(ప్రజాక్షేత్రం):** మేడ్చల్‌మల్కాజ్ జ్ గిరి జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకొయ్యలో గల సీఎంఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను ఆసుపత్రి చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి బుధవారం పరామర్శించి అందుతున్న వైద్య సేవలపై వారిని అడిగి బాగోగులను తెలుసుకున్నారు.గత మూడు సంవత్సరాలుగా సీఎంఆర్ ఆసుపత్రికి 60నుండి 70కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామీణ ప్రజలు సైతం వచ్చి ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకుంటున్నారని తెలిపారు.ఉచితంగా వివిధ పరీక్షలు,సర్జరీలు,సిటీ అల్ట్రా సౌండ్ స్కానింగ్ లు తదితర సౌకర్యాలు ఆసుపత్రి అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు.ఇప్పటికే సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులోకి తెచ్చామని మరికొద్ది రోజుల్లో ఎంఆర్ఐ సేవలు కూడా అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ప్రజా పాలన ముసుగులో లంబాడీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు

- సిద్దిపేట జిల్లా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు భూక్య బిక్షపతి నాయక్
- పోలీసుల ముందస్తు అరెస్టులపై మండిపడ్డ లంబాడి నాయకులు



**ప్రజాక్షేత్రం నంగునూరు** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం జెపి తండా మాజీ సర్పంచ్ ముఖ్య బిక్షపతి నాయక్ ను రాజగోపాల్పేట పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు లంబాడి హక్కుల పోరాట సమితి పిలుపు మేరకు లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి వెళ్లకుండా గిరిజన సంఘం నాయకులను ముందస్తు అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలకు తీవ్ర అన్యాయం చేస్తూ లంబాడీల అస్తిత్వం ఆత్మగౌరవంతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని త్వరలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రంలో 56 లక్షల పైగా లంబాడి జనాభా ఉన్న ఇంతవరకు మంత్రివర్గంలో లంబాడీలకు స్థానం కల్పించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుచేటుగా ఉందని అన్నారు ముందస్తు అరెస్టులతో అయ్యేదేం లేదు త్వరలో రాష్ట్ర మంత్రి వర్గ విస్తీర్ణంలో లంబాడీల వర్గానికి మంత్రి పదవి ఇవ్వకుంటే లంబాడీల తడాఖా చూపిస్తామని

# తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న

**నంగునూరులో ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు**



**ప్రజాక్షేత్రం నంగునూరు:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలుగు తొలి బహుజన చక్రవర్తి అని గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని నిర్వహించారు. సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నంగునూరు గౌడ సంఘం అధ్యక్షుడు జాగీరు ఎల్లా గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నంగునూరు పీ ఏ సీ ఎస్ చైర్మన్ కోల రమేశ్,నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, నాయకులు అనగోని పర్శరాములు గౌడ్, బూరుగు నర్సింలు గౌడ్, గోనెపల్లి సిద్దేశ్వర్ గౌడ్, ఉమాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల కోసం బహుజన సామ్రాజ్యాన్ని నిర్మించడం కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజల కోసం సైన్యాన్ని తయారు చేశారన్నారు. ప్రజలందరికీ న్యాయం జరిగే వరకు పోరాటం చేయడమే కాక 21 కోటలు నిర్మించి, 30 ఏండ్లు పాలించి తొలి తెలుగు బహుజన భారత మాత ముద్దు బిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని నివాళులు అర్పించారు. బహుజనులు అందరికీ తగిన న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసి బహుజన చక్రవర్తిగా పొందారని తెలిపారు. ప్రపంచంలో అత్యంత కీర్తి ప్రతిష్టలు కలిగిన బహుజన నాయకత్వం వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఏడున్నర నెలలు గోల్కొండను ఏలిన పోరాట యోధుడు అని కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ ఆశయాల సాధన కోసం ఆయన అడుగు జాడల్లో నడుస్తామని చెప్పారు.

# యువ నాయకులు కొమ్మూరి రాకేశ్ రెడ్డి గారి జన్మదిన ఉత్సవాలు

**ప్రజాక్షేత్రం చేర్యాల 2 ఏప్రిల్** చేర్యాల లో టౌన్ కాంగ్రెస్ ,యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ అందే నాని బాబు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ కర్క సంతోష్ రెడ్డి టౌన్ మండల సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మిక మహాసభను జయప్రదం చేయాలి



**భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే అశోక్**

**ప్రజాక్షేత్రం కొమురవెల్లి 2 ఏప్రిల్** భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరి ష్కారం కోసం ఈనెల 3వ తేదీన సిద్దిపేట పట్టణంలోని శ్రామిక భవన్ లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని టీ.ఎస్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కొమురవెల్లి, ఐనాపూర్, రాంసాగర్ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం కొమురవెల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. భవన నిర్మాణ గుర్తింపు కార్డు కలిగిన ప్రతీ కార్మికుల పిల్లల వివాహానికి ప్రస్తుతం ఇస్తున్న రూ.30 వేలు కాకుండా కళ్యాణలక్ష్మి మాదిరిగా రూ.ఒక లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. సహజ మరణానికి రూ 5 లక్షల వరకు ఇవ్వాలన్నారు. కార్మికులకు శాపంగా మారిన తంబు విధానాన్ని రద్దుచేసి, సాంకేతిక లోపాలను సరిచేయాలని, తెలంగాణలోని 33 జిల్లాల్లో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాదిమంది నిర్మాణ కార్మికులైన తాపీ, ఇటుక, రాయి, కంకర సెంట్రింగ్ రాడ్, బెండింగ్, ప్లంబర్, ఎలక్ట్రిషన్, వడ్రంగి, కాంక్రీట్ మిక్సింగ్, పెయింటర్స్ మార్బుల్స్ తదితర పనులు చేసే లక్షలాదిమంది కార్మికులందరినీ సంక్షేమ బోర్డులో సభ్యులుగా నమోదు చేసి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని 60 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికునికి పెన్షన్ తో పాటు అన్ని సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుడిక్యాల బాల్ మోహన్, జిల్లా నాయకుడు ఈరి భూమయ్య, మల్లం అంజయ్య, బియ్యబాలరాజు, కొమ్ము కనకయ్య, గజ్జల సురేందర్, కొంక ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో పేదల ఇళ్లలో ప్రతి రోజు పండుగ సంబురం

**దేవులపల్లి యాదగిరి, టీపీసీసీ కార్యదర్శి**

**ప్రజాక్షేత్రం నంగునూరు** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీతో పేదల ఇళ్ళలో ప్రతి రోజు పండుగా సంబురం ఉంటుందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. నంగునూరు మండలంలోని రాంపూర్ పాలమాకుల గ్రామాలలో బుధవారం ఉచిత సన్న బియ్యం పంపిణి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది,రంజాన్ శుభ సందర్భంగా రాష్ట్రంలోని చౌక ధరల దుకాణాల్లో సన్నబియ్యం అందించే ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీతో నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్కో హామీని నెరవేరుస్తోందని అన్నారు. పేదలందరూ తృప్తిగా భోజనం చేసేలా దేశంలోనే తొలిసారిగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్రంలో 40 లక్షల మంది నిరుపేదలకు ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియ చేపట్టిందని చెప్పారు. దీంతో రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారుల సంఖ్య 3.10 కోట్లకు చేరుతుందన్నారు. వీరందరికీ సన్నబియ్యం అందించాలని కాంగ్రెస్ విప్లవాత్మకనిర్ణయం తీసుకుందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై రూ.2,858 కోట్ల అదనపు భారం పడుతుందని తెలిపారు. పేదల కడుపు నింపేందుకు ఉద్దేశించిన కార్యక్రమాలకు ఎంత ఖర్చు అయినా వెనకడుగు వేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రాష్ట్రంలో ఉన్న 84 శాతం మంది పేద ప్రజలకు ప్రత్యేక లబ్ధి కలగనుందన్నారు. ప్రతి లబ్ది దారుడికి ఉచితంగా 6 కిలోల బియ్యంతో పాటు సరసమైన ధరలకు ఉప్పు, పప్పు, చింతపండు వంటి ఇతర నిత్యావసర సరుకులు కూడా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ నుంచైనా రేషన్ తీసుకొనే వెసులుబాటును ప్రభుత్వం కల్పించడంతో ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ ఎనగందుల నితిన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎనగందుల యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు బొడిగె శ్రీనివాస్ గౌడ్, రంగు అశోక్ గౌడ్, డైరెక్టర్ బొల్లు శ్రీశైలం యాదవ్, మోటం యాదగిరి, ఎనగందుల లింగం,మహేష్, నరేష్, శివాజి తదితరులు పాల్గొన్నారు.




# మండల అధ్యక్షుడు కొమ్మురవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**ప్రజాక్షేత్రం చేర్యాల 2 ఏప్రిల్** చేర్యాల మండలం రాంపురం గ్రామంలో నగామ డి సి సి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారికి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన B.R.S. నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన దొడ్డి వెంకటేష్ బండారి కనకయ్య బండ రాజు తదితరులు పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి రాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడు రంగు తిరుపతి మండల నాయకులు రంగు శంకర్ గౌడ్ శవాల రాజయ్య మార్కెట్ డైరెక్టర్ కనకయ్య చేర్యాల మండల యూత్ అధ్యక్షులు భూమని బాలరాజు, వెంకటేష్, రాజు, సురేష్,కొమరయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# మృతురాలి కుటుంబానికి BRRఫౌండేషన్ చైర్మన్ ఆర్థిక సహాయం

**ప్రజాక్షేత్రం 2 ఏప్రిల్ కొమురవెల్లి** మండలంలోని గౌరయపల్లి గ్రామానికి చెందిన నల్ల రామవ్వ గారు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని గుర్తించి మృతురాలి కుటుంబానికి BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి గారు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబానికి నా వంతుగా ఆర్థిక సహాయం అందించాను. ఆపదలో ఉన్న వారికి నా వంతు సహాయకారంగా సహాయం అందించడంలో ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరయపల్లికి చెందిన నరెడ్ల రఘు రెడ్డి నిల చంద్రం దొంతరబోయిన బాబు తడూరి అశోక్ మాట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన పదో తరగతి ప్రధాన పరీక్షలు

**ప్రజాక్షేత్రం నంగునూరు:** ముగిసిన పదో తరగతి ప్రధాన పరీక్షలు పదో తరగతి ప్రధాన పరీక్షలు బుధవారంతో ముగిశాయి. గత నెల 21వ తేదీన ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. నంగునూరు మండలంలోని ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కలిపి మొత్తం 10 విద్యాలయాలకు చెందిన 368 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాశారు. ఇందుకోసం నంగునూరు ఉన్నత పాఠశాల, రాజగోపాలపేట ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. నంగునూరు ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 212 మంది, రాజగోపాలపేట ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 156 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. చివరి ప్రధాన పరీక్ష సాంఘిక శాస్త్ర పరీక్షకు నంగునూరు పరీక్ష కేంద్రంలో ఒక్క విద్యార్థిని అనారోగ్యంతో పరీక్షకు హాజరు కాలేదు. మిగతా పరీక్షలకు శత శాతం హాజరయ్యారు. ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కాగా గురువారం నంగునూరు పరీక్ష కేంద్రంలో వొకేషనల్ పరీక్ష జరగనుంది. ఈ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ అనుముల కరుణాకర్ రెడ్డి తెలిపారు



# ఘనంగా ఫ్రెండ్లీ వాకర్స్ ఆరవ వార్షికోత్సవ సంబరాలు





**ప్రజాక్షేత్రం సిద్దిపేట ఏప్రిల్ 02:** సిద్దిపేట ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్ ఆరవ వార్షికోత్సవం సంబరాలు సంబరాన్ని అంటాయి. వార్షికోత్సవం... ఒక స్మరణీయ రోజు అని సిద్దిపేట ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కుంభాల పద్మారెడ్డి అన్నారు. సిద్దిపేటలో బుధవారం నిర్వహించిన ఆరవ వార్షికోత్సవ సమావేశంలో పాల్గొని వాకర్స్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సమాజ శ్రేయస్సు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సభ్యులను శాలువాతో సన్మానం చేస్తూ, వెండి కాయిన్లు అందజేశారు. అనంతరం గౌరవ సభ్యులు యాదగిరి గౌడ్ బొమ్మల యాదగిరి జైపాల్ రెడ్డి తదితరులు వాకర్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. సభ్యులందరూ కలిసి సామూహిక భోజనాలు చేశారు.

# డిసిసి అధ్యక్షుని తనయుని జన్మదిన వేడుకలు

**ప్రజాక్షేత్రం కొమురవెల్లి 2** ఏప్రిల్ కొమురవెల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ గారి ఆదేశానుసారం, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగాం డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి తనయుడు,యువ నాయకులు కొమ్మూరి రాకేష్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కాయిత శ్రీనాథ్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి సానాది భాస్కర్, మండల ఆర్గనైజర్ జంగని రవి,మండల కార్యదర్శి పంజాల మల్లేశం,ఐనాపూర్ తాజా మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, దేవస్థానం ధర్మకర్త వల్లాద్రి అంజిరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు, మండల యూత్ కార్యదర్శి ఉప్పల వంశీ, కొమురవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు,రసూలాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీకాంత్,ఐనాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం బాలయ్య,తపాస్పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట నర్సింహులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సార్ల లింగం, లింగంపల్లి సుధాకర్, బొచ్చు ఎల్లయ్య యాదవ్, కొమురవెల్లి గ్రామ యూత్ అధ్యక్షులు గుండా మహేష్, యేనిశెట్టి కిరణ్,దువ్వల శ్రీనివాస్,దండురమేష్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం ... సంబురం...

- సన్న బియ్యం చూసి మురిసిన జనం
- క్వాలిటీ గా ఉన్నాయని కితాబు
- అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిమి బిక్షపతి

**ప్రజాక్షేత్రం సిద్దిపేట ఏప్రిల్ 2:** సిద్దిపేట అర్బన్ మండలంలోనీ పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొలిమి బిక్షపతి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సన్న బియ్యం అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాస అంజన్న , ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.



# సన్నం బియ్యాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాక్షేత్రం సిద్దిపేట ఏప్రిల్ 2** రాష్ట్రంలోని పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ పై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గరిమ అగర్వాల్ అన్నారు. సిద్దిపేట పట్టణం భారత్ నగర్ లో గల 3803035 చౌక ధర దుకాణం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ప్రభుత్వం ఏప్రిల్ మాసం నుండి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం అందజేస్తుందని, ప్రతి ఒక్క కార్డుదారుడు ఇట్టి సన్న బియ్యం ను తీసుకుని లబ్ది పొందాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, సిద్దిపేట అర్బన్ తహసీల్దార్ సలీం, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






# ప్రీమియర్ షో అంటూ వార్తలు.. ఖండించిన 'కన్నప్ప' టీం

'కన్నప్ప' ప్రీమియర్ వేశారంటూ వచ్చిన వార్తలను చిత్ర బృందం ఖండించింది. ఆన్‌లైన్ వేదికగా ప్రచారమవుతున్న సమాచారాన్ని కొట్టిపడేసింది. ఈ మేరకు టీమ్ ఓ ప్రకటన విడుదల చేసింది. "మార్చి 31న 'కన్నప్ప' ప్రీమియర్ వేశారంటూ ఆన్‌లైన్ వేదికగా వస్తున్న వార్తల్లో నిజం లేదు. వీఎఫ్‌ఎక్స్ విభాగానికి సంబంధించి 15 నిమిషాల ఫుటేజ్ క్వాలిటీని సమీక్షించాం. 'కన్నప్ప' ఫస్ట్ కాపీని సిద్ధం చేసే పనులు నడుస్తున్నాయి. ఈ సినిమాకు వీఎఫ్‌ఎక్స్ పరిధి ఎక్కువ. అందుకే ప్రతి క్వాలిటీగా తీర్చిదిద్దుతుండటంతో మరింత సమయం అవసరమైంది. అభిమానులు, మీడియా అవాస్తవాలను వార్తలుగా రాయవద్దు. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తాం. 'కన్నప్ప' టీమ్ కష్టాన్ని అర్థం చేసుకుంటూ సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు'' అని తెలిపింది. మోహన్‌బాబు, మంచు విష్ణు నడుచుకుంటూ వస్తున్న పలు వీడియోలు నెట్టింట వైరల్ కావడంతో 'కన్నప్ప' ప్రివ్యూ వేశారంటూ పోస్టులు దర్శనమిచ్చాయి. దీనిపై చిత్ర బృందం వివరణ ఇచ్చింది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 25న విడుదల చేయాలని భావించినా, వీఎఫ్‌ఎక్స్ పనుల కారణంగా వాయిదా వేశారు. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని మంచు విష్ణు చెప్పారు.

# ఆ సెంటిమెంట్ శ్రీలీలను ఇబ్బంది పెడుతుందా..?

అతి తక్కువ సమయంలో తెలుగు చిత్రసీమలో శ్రీలీల టాప్ హీరోయిన్ రేంజ్ కు చేరుకుంది. 'పెళ్లిసందD' చిత్రంతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది శ్రీలీల. ఆ సినిమాకి హిట్ టాక్ రాకపోయినా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించి కమర్షియల్ హిట్ గా నిలిచింది. అందుకు కారణం శ్రీలీల గ్లామర్ అనడంలో సందేహం లేదు. ఆ తర్వాత వచ్చిన 'ధమాకా' కూడా అంతే. అయితే 'స్కంద' నుండి శ్రీలీలని ఫ్లాపులు వెంటాడుతున్నాయి. మధ్యలో వచ్చిన 'భగవంత్ కేసరి' తీసేస్తే.. 'ఆదికేశవ''ఎక్స్ట్రా' వంటి సినిమాలు పెద్ద డిజాస్టర్లు అయ్యాయి. ఇప్పటికీ ఆమె కోలుకోలేదు. దీంతో ఆమె డిమాండ్ కూడా టాలీవుడ్లో బాగా తగ్గిపోయింది. ఫ్లాపుల సంగతి ఎలా ఉన్నా.. శ్రీలీలని మరో బ్యాడ్ సెంటిమెంట్ వెంటాడుతున్నట్టు స్పష్టమవుతుంది. దాని వల్ల శ్రీలీలకి అస్సలు కలిసి రావడం లేదట. విషయం ఏంటంటే.. వేరే హీరోయిన్ రిజెక్ట్ చేసిన లేదా చేయలేకపోయిన సినిమాలో కనుక శ్రీలీల హీరోయిన్ గా ఎంపికైతే.. ఆ సినిమా కచ్చితంగా నిరాశపరుస్తుందట. ఆమెకు చేదు ఫలితాన్నే మిగులుస్తుందట. అది ఎలా అంటారా? 'గుంటూరు కారం' సినిమా నుండి పూజా హెగ్డే తప్పుకోవడం జరిగింది. తర్వాత శ్రీలీల మెయిన్ హీరోయిన్ అయ్యింది. 2024 సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద అనుకున్న ఫలితాన్ని అందుకోలేదు. ఇక తాజాగా వచ్చిన 'రాబిన్ హుడ్' విషయంలో కూడా ఇదే జరిగింది. ముందుగా ఈ సినిమాలో హీరోయిన్ గా రష్మికని తీసుకున్నారు. కానీ ఆమె వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల.. ఈ ప్రాజెక్టు నుండి తప్పుకుంది. దీంతో శ్రీలీలని తీసుకున్నారు. కట్ చేస్తే ఈ సినిమా కూడా ఫ్లాప్. అంతేకాదు పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటించాలి. కానీ అనుకోకుండా ఆమె ఈ ప్రాజెక్టు నుండి తప్పుకుంది. తర్వాత శ్రీలీలని తీసుకున్నారు. మరి ఈ సినిమా ఫలితం ఎలా ఉండబోతుందో? ఈ ఏడాది అయితే 'ఉస్తాద్' రిలీజ్ అయ్యే అవకాశాలు లేవు.



# ఇలాంటి పరిస్థితుల్లో హీరోలు బయట ఉంటే బాగుండు!

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై తీవ్ర దుమారం రేపుతోంది. విద్యార్థుల ఆందోళనలతో యూనివర్సిటీ రణరంగాన్ని తలపిస్తోంది. కాగా 400 ఎకరాల్లో విస్తరించి ఉన్న అడవిని, అరుదైన మొక్కలని, జంతువుల విచక్షణా రాహిత్యంగా తొలగించడం అనేది సంచలనంగా మారింది. ఐతే దీనిపై ప్రభుత్వం దగ్గర వారి కారణాలు వారికి ఉంటే పచ్చని పర్యావరణాన్ని చేజేతులా నాశనం చేసుకుంటున్నామని పలు విమర్శలు ఇపుడు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై రేణు దేశాయ్ తన నిరసనను వ్యక్తం చేశారు. ఈ వివాదంలోకి వెళితే.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అడవుల నరికివేతపై సోషల్ మీడియాలో సహా అక్కడి యూనివర్సిటీ విద్యార్థులు కూడా పోరాటం చేస్తుండగా ఈ నరికివేత దగ్గర కొన్ని హృదయ విదారక దృశ్యాలు చాలా మందిని కదిలిస్తున్నాయి. ఇక ఈ ఘటనపైనే సెన్సేషనల్ దర్శకుడు నాగ్ అశ్విన్ మొదటిగా తన గళం విప్పగా తన తర్వాత అనేకమంది చిన్న నటీనటులు సైతం సోషల్ మీడియాలో ఈ అడవి నరికివేతకు పర్యావరణ విచ్ఛిన్నాననికి వ్యతిరేకంగా మద్దతు పలికారు. కాగా వీరితో పాటుగా ప్రముఖ నటుడు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణు దేశాయ్ కూడా చేరారు. అయితే ఈ సెన్సిటివ్ మేటర్ పై రేణు దేశాయ్ సీరియస్ గానే స్పందించడం జరిగింది. కాగా నేరుగా సీఎం రేవంత్ రెడ్డికే పోస్ట్ చేస్తూ తన పలు స్టేట్మెంట్స్ ని ఖండించడం జరిగింది. ఇలాంటి పరిస్థితులు వచ్చినపుడు ఇలాంటి హీరోలు నిజంగా బయట కూడా ఉంటే బాగుణ్ణు అనిపిస్తుంది అని ఇన్స్టాలో పోస్ట్ చేసిన స్టేటస్ ఇపుడు వైరల్ గా మారింది. కాగా ఇక వీటితో పాటుగా అక్కడ అడవుల్లో జింకలే లేవని రేవంత్ అంటున్నారు ఇపుడు అడవులు కొట్టేస్తుండడంతో అవి దిక్కు తోచక బయటకి వస్తున్నాయి.



# కోర్ట్ మూవీ ఓటీటీ డేట్ ఫిక్స్?

ఓటీటీ వేదికలోకి చాలా సినిమాలు క్యూ కడుతున్నాయి. గత నెల మార్చిలో బోలెడన్ని మూవీస్ వచ్చాయి. కాకపోతే కోర్ట్ అనే ఓ చిన్న సినిమా అద్భుత విజయాన్ని సాధించింది. హీరో నాని నిర్మించిన ఈ మూవీ.. మంచి లాభాలని అందుకుంది. ఇప్పుడీ మూవీ ఓటీటీ డేట్ ఫిక్స్ చేసుకున్నట్లు తెలుస్తోంది. రామ్ జగదీశ్ అనే కొత్త దర్శకుడు తీసిన 'కోర్ట్'లో పోక్సో చట్టం గురించి ప్రస్తావించారు. కోర్ట్ రూమ్ డ్రామాగా తీసిన ఈ సినిమాకు జనాలు నుంచి మంచి ఆదరణ దక్కింది. శివాజీ, ప్రియదర్శితో పాటు హర్ష రోషన్‌శ్రీదేవి జంట నటనకు ప్రశంసలు దక్కాయి. ఇక విషయానికొస్తే మార్చి 14న థియేటర్లలోకి వచ్చిన కోర్ట్ మూవీ.. ఏప్రిల్ 11న ఓటీటీలోకి వచ్చే అవకాశముందని టాక్. దీని డిజిటల్ హక్కుల్ని నెట్ ఫ్లిక్స్ దక్కించుకుంది. రీసెంట్ టైంలో పలు కొత్త సినిమాలు ఈ ఓటీటీలో 28 రోజులకే వస్తున్నాయి. దీంతో కోర్ట్ కూడా అలానే రావొచ్చని అంటున్నారు. మరి ఇందులో నిజమెంతనేది చూడాలి..




PRINTED, PUBLISHED AND OWNER BY K PRAVEEN KUMAR, PRINTED AT M R PUBLICATIONS, #631880, VANASTHALIPURAM, RANGA REDDY (DIST), HYDERABAD, TELANGANA 500070.
PUBLISHED AT H.NO. 250 SHANKAR PALLY, RANGA REDDY, HYDERABAD, TELANGANA 501203. EDITOR : K PRAVEEN KUMAR. PHONE NUMBER 9177920459,
EMAIL ID : PRAJAKSHETRAM1@GMAIL.COM, HTTPS://PRAJAKSHETRAM.IN, RNI NO. TELTEL/12330